



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## పారదర్శకంగా రెండో విడత ల్యాండ్ పూలింగ్

- సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావాలి
- పురపాలక మంత్రి నారాయణ

9



# లాభసాటి వ్యవసాయానికి పంచసూత్రాలు

- ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి
- అంతర పంటలతో అధిక ఆదాయం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, ఖజానా ఖాళీ చేశారు
- అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం
- రైతన్నా.. మీకోసం సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం

2

### విద్యుత్ ఛార్జీలు పెంచబోం

విద్యుత్ ఛార్జీలను పెంచబోమని నల్లజర్లలో జరిగిన రైతన్నా.. మీకోసం సభలో సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఛార్జీలు పెంచకుండానే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు

విభిన్న ప్రతిభావంతులకు..

# సీఎం ఏడు వరాలు



- దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహిస్తాం
- రాజధానిలో పాటు ప్రతి జిల్లాలో దివ్యాంగ భవనం ఏర్పాటు
- గత ప్రభుత్వం దివ్యాంగులపై కక్షతో దాడులు చేసింది
- అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- అంధుల మహిళా ప్రపంచ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు

4

*"దివ్యాంగుల సమస్యలపై అవగాహన పెంపొందించడానికి... వారి గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం ప్రణాళికలు రూపొందించడానికి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులందరికీ శుభాకాంక్షలు. ఆత్మవిశ్వాసంతో ఎవరికీ తీసిపోమంటూ దివ్యాంగులు సాధిస్తున్న విజయాలకు ఇటీవల అంధుల మహిళల టీ20 ప్రపంచకప్ లో మన్యం ప్రాంతానికి చెందిన యువ క్రికెటర్ కరుణ కుమారి చూపిన ప్రతిభ నిదర్శనం. దివ్యాంగుల పింఛన్‌ను రూ. 3,000ల నుంచి రూ. 6,000లకు పెంచి వారి జీవితాలకు భరోసా కల్పించాం. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్లేందుకు, దివ్యాంగులు ఇతరులతో సమానంగా జీవించే హక్కును, భద్రతను, గౌరవాన్ని అందుకునేలా అండగా నిలబడేందుకు మనందరం ప్రతిజ్ఞ తీసుకుందాం."*

*- సీఎం చంద్రబాబు నాయుడు*



## ముఖ్యమంత్రి చంద్రబాబుతో గౌతమ్ అదాని భేటీ

5

# బడి ఆ మాస్టార్‌కి గుడి

- అంకిత భావంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు
- ప్రభుత్వ ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు

5



## గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి

- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరమ్
- లాంఛనంగా ఉద్భవ్-2025 ఉత్సవాల ప్రారంభం
- గొప్ప మార్పుకు వేదిక: మంత్రి సంధ్యారాణి

9

## హరితశోభతో అమరావతి

- పచ్చదనం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- మాస్టర్ ప్లాన్ ప్రకారం 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ రాజధానిగా నిర్మాణం
- రాజధాని రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం
- మంత్రి నారాయణ వెల్లడి

8

## పీపీపీ విధానం.. పేదలకు వరం

- అందుబాటులోకి ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు
- పేదలకు మేలు జరుగుతుంటే ఓర్వలేని జగన్ రెడ్డి
- ప్రజలను మోసగించేందుకే కోటి సంతకాల ప్రహసనం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

8

## అమరావతిపై దాడి.. రాష్ట్ర అభివృద్ధిపై దాడే

- జగన్‌రెడ్డి అండ్ కో విషం కక్కుతోంది
- వైసీపీ, నీలి మీడియా దుష్ప్రచారం సిగ్గుచేటు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

10

చైతన్యరథం



# లాభసాటి వ్యవసాయానికి పంచసూత్రాలు

నల్లజర్ల (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, అన్నదాతకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం పంచసూత్ర ప్రణాళికతో ముందు కెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పంచసూత్రాలపై అవగాహన కల్పించేందుకే రైతన్నా... మీకోసం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా పనిచేస్తోం దని చెప్పారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో బుధ వారం రైతన్నా...మీకోసం కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ యాక్షన్ ప్లాన్ పై చర్చించారు. అంతకుముందు అక్కడి రైతులు సాగు చేస్తున్న అంతర్ పంటలను పరిశీలించారు. అనంతరం రైతులనుఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లా డుతూ వ్యవసాయమే మన బలం అన్నారు. రాష్ట్రంలో 62 శాతం మంది వ్యవసాయ, అనుబంధ రంగాల పైన ఆధారపడి జీవిస్తున్నారు. అందుకే సాగును లాభసాటి చేసేందుకు మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

- ఆహార అలవాట్లకు అనుగుణంగా సాగు పద్ధతులు ఉండాలి
- వ్యవసాయ అనుబంధ రంగాలపైనా రైతన్నలు దృష్టి పెట్టాలి
- అంతర పంటలతో అధిక ఆదాయం
- విద్యుత్ ఛార్జీలు పెంచబోం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేసి, ఖజానా ఖాళీ చేశారు
- అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం
- రైతన్నా.. మీకోసం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అంతరపంటల పరిశీలన, మేలు సాగు విధానాలు పాటిస్తున్న రైతులకు సీఎం సన్మానం



## వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి

మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం. వ్యవసాయం లాభసాటిగా మారాలి. రైతుకు గిట్టుబాటు ధర రావాలి. తెలంగాణలో 60 శాతం సర్వీస్ సెక్టార్ ఉంది. అక్కడ వ్యవసాయంలో వచ్చే ఆదాయం 14 శాతంగా ఉంది. వ్యవసాయం, అనుబంధ రంగాలు మన రాష్ట్ర జీఎస్డీపీలో 34 శాతం వాటా కలిగి ఉన్నాయి. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలపైనా దృష్టి పెట్టాలి. అలాగే భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారలో కలుపుతాం. పెన్నాకూ తీసుకెళతాం. ఈ ఏడాది 7వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోయింది. కృష్ణా నుంచి 1500 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయింది. ఇందులో 200టీఎంసీల నీరు మనం వాడుకోగలిగితే కరువు అన్నమాటే వినపడదని సీఎం స్పష్టం చేశారు.

## కృష్ణా-గోదావరి అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు

భూమినే జలాశయంగా చేసి భూగర్భ జలాలు పెంచుకోగలిగితే కరువు ఉండదు. పోలవరం కుడి కాలువ నుంచి నీరు ఇస్తే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. రాష్ట్రమంతటా డిసెంబర్ 1 నాటికి 6.8 మీటర్లకు భూగర్భ జలాలు రాగా తూర్పుగోదావరి జిల్లాలో 18 మీటర్లు ఉన్నాయి. అందుకు ఇక్కడున్న భూమే కారణం. కరువు ఎక్కువగా ఉండే సీమలోని నంద్యాల జిల్లాలో 4 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రం మొత్తం మీద  తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాలు తగ్గాయి.  రాష్ట్రంలో కృష్ణా, గోదావరి నుంచి నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. ఈ రెంటిని అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తాం. ఈ ఏడాది రిజర్వాయర్లలో 900 టీఎంసీల నీరు ఉంది. 700 టీఎంసీల వరకూ భూగర్భ జలాలు ఉన్నాయి. 20 లక్షల పంప్ సెట్లు ఉన్నాయి. సాగు, తాగుతో పాటు పరిశ్రమలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## డిమాండ్ ఉన్న పంటల సాగుతో ఆదాయం

రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి. వినూత్న పద్ధతుల్లో విభిన్న పంటలు పండించాలి. ఏ పంటలకు డిమాండ్ ఉంది, ఎక్కడ మార్కెట్ ఉంది, సాగులో కొత్త పద్ధతులు ఏంటి అనే వాటిపై రైతులకు అవగాహన రావాలి. వ్యవసాయ రంగాన్ని రీ-ఓరియేంటేషన్ చేస్తాం. యూనివర్సిటీల్లో చేస్తున్న పరిశోధనలు రైతులకు ఉపయోగకరంగా ఉండాలి. పామాయిల్ సాగులో టెక్నాలజీ ఉపయోగించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఆనాడు పామాయిల్ సాగును ఎన్టీఆర్ ప్రోత్సహించారు. సాగు కోసం మొదటిసారిగా మలేషియా నుంచి మొక్కలు తెప్పించారు. నేడు ప్రపంచీకరణతో మొత్తం మారింది. ఎక్కడో ఉక్రెయిన్‌లో జరిగిన యుద్ధం మన పంటలపై ప్రభావం చూపుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు కోపం వస్తే మన రొయ్యి ఎగిరిపోయే పరిస్థితి వచ్చింది. ఇథనాల్ తయారీ కోసం కేంద్ర ప్రభుత్వాలు మొదట మొక్కజొన్న సాగును ప్రోత్సహించాయి. తర్వాత పాలసీ మారడంతో ఇథనాల్ తయారీకి 40 శాతం వరి నూకలు, 60 శాతం జొన్నలు వాడుతున్నారు. దీంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గి రైతులు నష్టపోయారు. అలాగే డిమాండ్ ఉందని హెచ్డీ బర్లీ పొగాకు భారీగా సాగు చేశారు. తర్వాత మార్కెట్ పడిపోయింది. అంతర్ పంటలు వేసిన రైతులకు లాభాలు వస్తున్నాయి. ఎరువుల వాడకం ఎక్కువగా ఉంటే ఖర్చు పెరిగిపోతుంది. చిత్తూరు జిల్లాలో కొందరు రైతులు మామిడి పండ్లకు పురుగు పట్టకుండా కవర్ పెట్టి జాగ్రత్తలు తీసుకోవడంతో మంచి లాభాలు పొందారని సీఎం తెలిపారు.

## ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం పదిలం

టెక్నాలజీ వినియోగంతో వ్యవసాయం లాభసాటిగా మారుతుంది. ఒక పంట వరి వేసినప్పటికీ మరో పంటగా హార్టికల్చర్‌కు వెళితే ఆదాయం పెరుగుతుంది. నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు పెడుతున్నాం.  రైతులు పండించిన పంటను నేరుగా వినియోగదారునికి విక్రయించేలా చర్యలు తీసుకుంటున్నాం. నేడు బియ్యం తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కాబట్టి వరితో పాటు ఇతర పంటలపై రైతులు దృష్టి పెట్టాలి. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నాం. సీమలో 18 రకాల పంటలు, పండ్లు పండుతున్నాయి. ఎడారిలో పండే ఖర్జూరాలనూ అక్కడి రైతులు పండిస్తున్నారు. కాఫీ నుంచి కోకో వరకు, బత్తాయి నుంచి బొప్పాయి వరకు, పట్టు నుంచి పసుపు వరకు...పామాయిల్ నుంచి శనగ వరకు, అగ్రికల్చర్ నుంచి ఆక్వాకల్చర్, హార్టికల్చర్ వరకు....మన దగ్గర పండని పంటలేదు, మన దగ్గర దొరకని ఫలం లేదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలి. డైరీ, పౌల్ట్రీ...మీట్‌లో రూ.2లక్షల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. హార్టికల్చర్‌లో రూ.లక్షా 85 వేల కోట్ల జీఎస్డీపీ వస్తుంది. చేపలు,రొయ్యల సాగుతో రూ.లక్షా 45 వేల ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో కేవలం రూ.50 వేల ఆదాయమే వస్తుంది. ఒకప్పుడు అరకు కాఫీ ఎవరికీ పెద్దగా తెలీదు. మనం ఇచ్చిన ప్రోత్సాహంతో నేడు అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా మారింది. ఏపీ రైతు తెలివైనవాడు. నీళ్లు ఎక్కడుంటే అక్కడ మన రైతు ఉంటారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణతో పాటు ఆఫ్రికా వంటి దేశాల్లోనూ వ్యవసాయం చేస్తున్నారని సీఎం అన్నారు.

## గత పాలకులు ఖజానా ఖాళీ చేశారు

గడిచిన ఐదేళ్లలో పాలన ఎలా ఉందో మనం చూశాం. జగన్మోహన్ రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేశాడు. ఖజానా ఖాళీ చేశాడు. కనీసం అప్పు దొరకని పరిస్థితి. తాము దక్కించుకోవాల్సిన భూమిని దక్కించుకోలేకపోతే... ఆ భూములను లిటిగేషన్లో పెట్టేవారు. అలాంటి భూములను  22-ఎ జాబితాలో చేర్చే వారు. అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పలికారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అద్భుత విజయం అందించారు. అన్నింటినీ సరిచేసుకుంటూ వస్తున్నాం. సూపర్ సిక్స్‌తో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. తల్లికి వందనం కింద రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. మెగా డీఎస్సీతో 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నాం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పౌర సేవలు అందిస్తున్నాం. కరెంటు చార్జీలు పెంచబోమనే మాటకు కట్టుబడి ఉన్నాం. వచ్చే సంక్రాంతి నాటికి గుంతలు పడ్డ రోడ్లన్నీ మరమ్మతు లు చేస్తాం. ఇప్పటికే టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ సంజీవని కేంద్రాలనే ప్రాజెక్టును తీసుకొచ్చామని సీఎం తెలిపారు.

## విమర్శలు సహజమే

పాలనలో సంస్కరణలు తీసుకొస్తున్న క్రమంలో అడ్డంకులు సహజం. నాడు నేను ఐటీని ప్రోత్స హించినప్పుడు విమర్శలు చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టినప్పుడు హేళన చేశారు. కానీ నేడు వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సులో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే విశాఖ నగరానికి గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర కల సాకారమవుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.








# రైతన్నా... మీకోసంలో సీఎం చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు బుధవారం తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్లలో నిర్వహించిన రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. నల్లజర్ల చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు స్వాగతం పలికారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు సందర్శించారు. కొబ్బరి ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి... కొబ్బరి ఎంత మేర పంట వస్తోందని ఆరా తీశారు. కోకో ఉత్పత్తులను పరిశీలించారు. నర్సరీలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. నల్లజర్ల రైతాంగం సాగు చేస్తోన్న అంతర్ పంటలను సీఎం పరిశీలించారు. రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొని వారి నుంచి సాగు వివరాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.
















# విభిన్న ప్రతిభావంతులకు..

# సీఎం ఏడు వరాలు



- దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహిస్తాం
- రాజధానిలో పాటు ప్రతి జిల్లాలో దివ్యాంగ భవనం ఏర్పాటు
- గత ప్రభుత్వం దివ్యాంగులపై కక్షతో దాడులు చేసింది
- అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- అంధుల మహిళా ప్రపంచ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు



విజయవాడ (చైతన్యరథం): విభిన్న ప్రతిభావంతులను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం వారి ఆకాంక్షలకు అనుగుణంగా వరాల జల్లు కురిపించారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ఎదుగుదలను దృష్టిలో పెట్టుకుని 7 వరాలు ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. వారిపై కక్షపూరితంగా దాడులు చేశారు. 2019-2024 మధ్య కనీసం దివ్యాంగుల దినోత్సవం కూడా నిర్వహించలేదు. వారికి ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం చేయలేదు. కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలా అండగా నిలిచింది. దివ్యాంగులు బలహీనులు కాదు. నేను వారిని విభిన్న ప్రతిభావంతులుగా చూస్తాను. కొంచెం మద్దతు ఇస్తే చాలు వారు విజయం సాధిస్తారు. వారికి అందరికంటే పట్టుదల ఎక్కువ. సమాజంలో అందరిలానే దివ్యాంగులు కూడా సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం పొందాలనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దివ్యాంగుల ఎదుగుదలకు అవసరమైన విధానాలు, చట్టాలు రూపొందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

### దివ్యాంగులకు పింఛన్లకు నాంది పలికింది ఎన్టీఆర్

దివ్యాంగులకు మొదటిసారి రూ.30 పింఛను ఇచ్చింది ఎన్టీఆరే. 2014కు ముందు దివ్యాంగులకు రూ.500 ఉన్న పింఛన్‌ను మేము అధికారంలోకి వచ్చాక రూ.1500 చేశాం. అదే ప్రభుత్వంలోనే మరోసారి పెంచి రూ.3,000 చేశాం. 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగ పింఛన్‌ను రూ.6,000 చేశాం. డయాలసిస్ పేషెంట్లు, తలసేమియా బాధితులకు రూ.10 వేలు ఇస్తున్నాం. తీవ్ర వైకల్యం ఉంటే రూ.15,000 వరకు పింఛన్ అందిస్తున్నాం. ప్రతీ నెలా 7.68 లక్షల మంది దివ్యాంగులకు నెలకు రూ.471 కోట్లు పంపిణీ చేస్తున్నాం. ఇందుకోసం ఏడాదికి దాదాపు రూ.6,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ విభిన్న ప్రతిభావంతులకు ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదంటే.. అదీ వారిపై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ గడువును పొడిగించాం. దివ్యాంగులకు ఈ ఏడాది 1,800 మోటార్ వాహనాలను అందిస్తున్నాం. వీటితో పాటు ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు, వీల్ చైర్లు... మొత్తం 13,935 సహాయక పరికరాలు పంపిణీ చేశామని సీఎం చంద్రబాబు వివరించారు.

### దివ్యాంగుల చదువుకు ప్రాధాన్యత

మెగా డీఎస్సీ ద్వారా 2,260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను భర్తీ చేశాం. వినికిడి, దృష్టి లోపం ఉన్నవారి కోసం ప్రత్యేకంగా 10 పాఠశాలలు నిర్వహిస్తున్నాం. ఆధునిక అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేశాం. హోమ్ స్కూలింగ్ తీసుకువచ్చాం. 679 భవిత కేంద్రాల ద్వారా ఎర్లీ ఇంటర్వెన్షన్, థెరపీ అందిస్తున్నాం. ూాూజ× పథకం కింద దివ్యాంగుల హాస్టల్ భవనాల అభివృద్ధికి రూ. 4.32 కోట్లు మంజూరు చేశాం. చిన్నారుల్లో వైకల్యాలను ముందుగానే గుర్తించేలా హెడ్ టు టో స్క్రీనింగ్ నిర్వహిస్తున్నాం. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నగరాల్లో ఉచిత ప్రయాణం, జిల్లాల సర్వీసుల్లో 50 శాతం రాయితీ ఇస్తున్నాం. విశాఖలో 23 ఎకరాల్లో 'నేషనల్ సెంటర్ ఫర్ డిజెబిలిటీ స్పోర్ట్స్' స్టేడియం ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

### విజయానికి వైకల్యం అడ్డంకి కాదు

విజయానికి వైకల్యం అడ్డు కాదని కరుణ కుమారి, అజేయ్ కుమార్ రెడ్డి, దీపిక నిరూపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన బ్లైండ్ ఉమెన్ క్రికెటర్ కరుణా కుమారి ప్రస్థానం ఎందరికో ప్రేరణగా నిలిచింది. కేవలం శబ్దంతోనే అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించింది. అంధుల టీ 20 ప్రపంచ కప్ ఫైనల్‌లో 42 పరుగులు చేసి మనకు కప్ అందించింది. ఆమె గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. చిన్న వయసులో ఓ ప్రమాదంలో చూపు కోల్పోయిన ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి పట్టుదలతో అనుకున్నది సాధించారు. తొలి బ్లైండ్ టీ 20 ప్రపంచ కప్‌ను భారత్ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్‌గా 2017లో బ్లైండ్ టీ 20 ప్రపంచ కప్‌ను, 2018 బ్లైండ్ క్రికెట్ ప్రపంచ కప్‌ను గెలిపించారు. అర్జున అవార్డు అందుకున్న మొట్టమొదటి బ్లైండ్ క్రికెటర్‌గా నిలిచారు. అలాగే చిన్నతనంలో చూపు పోగొట్టుకున్న దీపిక వరల్డ్ టీ 20 బ్లైండ్ ఉమెన్ క్రికెట్ జట్టు కెప్టెన్ గానే కాకుండా పారా అథ్లెటిక్ గానూ ప్రతిభ చాటడం గొప్ప విషయం. జాతీయ క్రీడల్లో 100మీటర్ల స్ప్రింట్, లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించి స్ఫూర్తిగా నిలిచిందని సీఎం చంద్రబాబు అభినందించారు.

### ఇంద్రధనుస్సులాంటి ఏడు వరాలివే...

1. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం.
2. స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్-పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తాం.
3. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల తరహాలోనే దివ్యాంగులకు వర్తింపు.
4. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు.
5. బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయింపు.
6. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజ్‌తో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ.
7. ప్రజా రాజధాని అమరావతిలో దివ్యాంగ్ భవన్. జిల్లాల్లో కూడా దివ్యాంగ భవనం నిర్మిస్తాం. దివ్యాంగులకు అనుకూలం, సౌకర్యవంతమైన రాజధానిగా అమరావతిని నిర్మిస్తాం.















# ముఖ్యమంత్రి చంద్రబాబుతో గౌతమ్ అదాని భేటీ

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని, అదాని పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో అదాని గ్రూపు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రానున్న రోజుల్లో పెట్టబోయే పెట్టుబడులపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం ఈ సమావేశం జరిగిన తీరుపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులకు అన్ని విధాల చేయూత

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు అనేక రంగాల్లో రాణిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. విభిన్న ప్రతిభావంతులకు టీడీపీ మొదటి నుంచీ అండగా నిలుస్తోంది. కూటమి ప్రభుత్వ పాలనలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల పెన్షన్ రూ. 6వేలు చెల్లిస్తున్నాం. వారికి అన్ని విధాల చేయూత అందిస్తాం. సవాళ్లను అధిగమించి దివ్యాంగులు జీవితంలో విజయం సాధించాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.

# బడి ఆ మాస్టార్‌కి గుడి

- అంకిత భావంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు
- ప్రభుత్వ ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు



అమరావతి (చైతన్యరథం): బడినే గుడిగా భావించి, అంకిత భావంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ప్రశంసలు కురిపించారు. విద్యార్థులను శ్రద్ధతో తీర్చిదిద్దుతున్న అనకాపల్లి జిల్లా, యలమంచిలి జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ తెలుగు స్కూల్ అసిస్టెంట్ మువ్వల రాంబాబు (బడే గుడి రాంబాబు) మాస్టారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఈ హైస్కూల్లో 60 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను, సహ ఉపాధ్యాయులు, గ్రామస్తుల సహకారంతో 130 మందికి చేర్చిన మాస్టారి కృషి ప్రశంసనీయం. తెలుగు బోధిస్తూ, తెలుగు పాఠ్య పుస్తకాలు రచిస్తూ...తెలుగు భాషా వికాసానికి పాటుపడుతూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్న బడే గుడి రాంబాబు మాస్టారికి జేజేలు పలుకుతున్నానన్నారు.

## సీఎం చంద్రబాబుకి మంత్రి డా.స్వామి కృతజ్ఞతలు




అమరావతి (చైతన్యరథం): దివ్యాంగులకు ఇంద్ర ధనస్సు లాంటి 7 వరాలు ప్రకటించిన సీఎం చంద్రబాబుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన ప్రతిభావంతుల సంక్షేమశాఖల మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన 7 వరాలు దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని మంత్రి డా. స్వామి అన్నారు.





# రైతులకు సీఎం చంద్రబాబు సత్కారం

సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్లలో నిర్వహించిన రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెరుగైన సాగు విధానాలను పాటించిన రైతులను సన్మానించారు.











# సీఎం చంద్రబాబుకి ఘన స్వాగతం

గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్లలో బుధవారం రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రులు అచ్చెన్నాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

















# గోపాలపురం నేతలు, కార్యకర్తలతో సీఎం సమీక్ష

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో బుధవారం గోపాలపురం నియోజకవర్గం నేతలు, కార్యకర్తలతో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం. నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు.






### చంద్రబాబు నేతృత్వంలో పనిచేయడం సంతృప్తిగా ఉంది...!

# తెలుగుదేశం ఓ రాజకీయ విశ్వవిద్యాలయం!





## లీడర్ వాయిస్

*(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)*

ఉద్యోగ సంఘ నేతగా, సమైక్యాంధ్ర సారధిగా దూకుడుగా పనిచేసిన సీనియర్ నేత పర్చూరి అశోక్ బాబు... చంద్రబాబు గారి ఆహ్వానంపై 2019లో రాజకీయాల్లోకి వచ్చారు. 2019 నుంచి 2025 మార్చి వరకు శాసనమండలి సభ్యుడిగా పనిచేసి విద్యార్థి, ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారు. అశోక్ బాబు అంతరంగం ఆయన మాటల్లోనే... కృష్ణాజిల్లా అవనిగడ్డలో మా తల్లిదండ్రులకు అయిదురు సంతానంలో నేను మూడో వాడ్ని. 10వతరగతి వరకు అవనిగడ్డలో, ఇంటర్మీడియట్ గన్నవరం వీఆర్ కాలేజీలో చదివాను. 1991 నుంచి నేను ఉద్యోగ సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే వాడ్ని. 2009-13 నడుమ ఏపీ ఎన్‌జీఓ సంఘం జనరల్ సెక్రటరీగా పనిచేసిన నేను 2013లో ఏపీ ఎన్‌జీఓ అధ్యక్షుడిగా బాధ్యతలు చేట్టాను. రాష్ట్రవిభజన సమయంలో సమైక్యాంధ్ర ఉద్యమానికి నేతృత్వం వహించి కలసి ఉందామని చివరిక్షణం వరకు పోరాడాను. దురదృష్టవశాత్తు మా ప్రయత్నాలన్నీ వృధా అయ్యాయి. ఆ సమయంలో నా గుండె ముక్కలైందన్నంత బాధను అనుభవించాను.

### రాజకీయాల్లోకి ఎలా వచ్చారు?

ఉద్యోగ విరమణ తర్వాత చంద్రబాబు గారి ఆలోచనలు, నిజాయితీ, దూరదృష్టి, రాష్ట్రం కోసం ఆయన పడుతున్న తపన చూసి చంద్రునికో నూలుపోగులా సహకరించాలని 2019లో తెలుగుదేశం పార్టీలో చేరాను. చంద్రబాబు గారు నన్ను నమ్మి శాసన మండలి సభ్యుడిగా అవకాశం కల్పించారు. ప్రస్తుతం టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఓ రాజకీయ విశ్వవిద్యాలయం లాంటిది, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన విజనరీ లీడర్ చంద్రబాబు గారి నేతృత్వంలో పనిచేయడం ఆనందంగా, సంతృప్తిగా ఉంది. నేను పదవులు ఆశించి రాజకీయాల్లోకి రాలేదు. తెలుగు దేశం పార్టీకి నావంతు చేయగలిగిన సేవ చేస్తాను.



### ఉద్యోగుల పరిస్థితి అప్పుడెలా ఉండేది?

భారత రాజ్యాంగం ఆర్టికల్ 19, 20ల ద్వారా పౌరులతో పాటు ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని షరతులతో భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించింది. వైసీపీ ప్రభుత్వంలో ఈ స్వేచ్ఛను పూర్తిగా హరించారు. సమ్మె చేసిన ఉద్యోగ సంఘాల నాయకులను బెదిరించడం, ఉద్యోగులపై కేసులు పెట్టి వేధించడం నిత్యకృత్యంగా మార్చారు. గత ప్రభుత్వంలో విజయవాడలోని సాంబమూర్తి రోడ్ లో లక్ష మంది ఉద్యోగులు భారీ ప్రదర్శన రాష్ట్ర చరిత్రలోనే ఒక కీలక ఘట్టం. ఈ ఉద్యమం గత వైసీపీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిది. దీనిపై గత ప్రభుత్వం కక్షసాధిస్తూ పీఆర్సీ, ఫిట్ మెంట్ తగ్గించి ఉద్యోగులు, పెన్షనర్లకు తీరని అన్యాయం చేసింది. అంగన్ వాడీలు, ఆశాలు, ఇతర సంఘాల నాయకులు చేసిన ఉద్యమాలపై ఉక్కుపాదం మోపింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో రూ.లక్ష కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు. అందులో ఉద్యోగులకు సంబంధించినవే రూ.32 వేల కోట్లు ఉన్నాయి. ప్రధానంగా జిపిఎఫ్ చెల్లింపులు, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, డీఏలు, పోలీసుల అలవెన్సులు ఇతర బకాయిలు ఉన్నాయి.

### కూటమి ప్రభుత్వం వచ్చాక ఎలా ఉంది?

పలు సమస్యలున్నా గత 17నెలలుగా ఉద్యోగులు పూర్తి స్వేచ్ఛతో తమ విధులను నిర్వర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా చేసే నిరసనలపై కూటమి ప్రభుత్వం ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదు. అంతేగాక గత ప్రభుత్వంలో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. పూర్తిగా కేసులు ఎత్తివేతకు ప్రభుత్వం ఉద్యోగులకు స్పష్టమైన హామీ ఇచ్చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అనంతపురానికి చెందిన కానిస్టేబుల్ ప్రకాశ్ ను ఉద్యోగం నుంచి తొలగించారు. కూటమి ప్రభుత్వం ఇటీవల ఆ కానిస్టేబుల్ కు తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంది. అలాగే గత ప్రభుత్వ ఉద్యోగులపై పెట్టిన అనేక కేసులను ఎత్తివేయడం జరిగింది. చంద్రబాబు గారు ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిగా ఉంటూ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి పరిష్కారానికి హామీ ఇచ్చారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు.

### ఉద్యోగులు ఇప్పుడు సంతృప్తిగా ఉన్నారా?

వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన ఆర్థిక విధ్వంసం రాష్ట్రంలోనే కాదు, యావత్ దేశంలోనే ఎక్కడా జరగలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్కో చిక్కుముడి విప్పుతూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక డీఏతో పాటు రూ.12 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించడం జరిగింది. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో సంబంధం లేకుండా అన్ని తరగతుల ఉద్యోగస్థులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు 1వతేదీనే ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు జమ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సమయానికి జీతాలు రాక ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. అటువంటి పరిస్థితి అయితే ఇప్పుడు లేదు. ఉద్యోగులు పూర్తి సంతృప్తిగా ఉన్నారని చెప్పలేను గానీ కంఫర్ట్ గా విధులు నిర్వహిస్తున్నారు.

### వారు జైలుకెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు?

అల్ ఇండియా సర్వీసు అధికారులు గానీ, ఉద్యోగులు కానీ ఎవరైనా చట్టానికి లోబడి పనిచేయాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులు వత్తిడి చేస్తే చట్టాలను తెలియజేయాల్సిన బాధ్యత కూడా అధికారులదే. అలాకాకుండా రాజకీయ నాయకులతో కుమ్మక్కై చట్టాన్ని దుర్వినియోగం చేస్తే చట్టప్రకారం శిక్ష ఎదుర్కొవాల్సిందే. జగన్మోహన్ రెడ్డి జమానాలో అనేకమంది సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు చట్టాన్ని ధిక్కరించి ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. జగన్ మెప్పుకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడి జైళ్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది ఐపీఎస్, ఐఏఎస్ లు చట్టాన్ని దుర్వినియోగం చేసి అవినీతికి సహకరించారు. ఆ తర్వాత వారంతా తర్వాత జైలు పాలయ్యారు.

### టిడిపి కేడర్ అంతరంగం ఎలా ఉంది?

దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని బలమైన కేడర్ టిడిపికి సొంతం. వైసిపి దౌర్జన్యాలు, దాష్టీకాలకు వెరవక గత అయిదేళ్లు పోరాటం చేశారు. వారి పోరాట ఫలితంగానే గతంలో ఎన్నడూ లేనంత భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. గత 17నెలల్లో 70శాతం వరకు నామినేటెడ్ పోస్టులను అధినాయకత్వం భర్తీచేసింది. మిగిలిన పదవులు కూడా త్వరలోనే భర్తీచేసేందుకు కసరత్తు జరుగుతోంది. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపునిచ్చేందుకు యువనేత లోకేష్ కృషిచేస్తున్నారు. ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదు. పార్టీ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులంతా కలసికట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నా.



చైతన్యరథం

# హరితశోభతో అమరావతి

- పచ్చదనం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు
- మాస్టర్ ప్లాన్ ప్రకారం 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ రాజధానిగా నిర్మాణం
- అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, స్నో వరల్డ్, పబ్లిక్ పార్కులతో ఆహ్లాదకరంగా అమరావతి
- జనవరి నెలాఖరు నుంచి బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభం
- రాజధాని రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం
- ల్యాండ్ పూలింగ్ రైతుల కోసం సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్
- మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి నిర్మాణంలో గ్రీనరీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖల మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్ట్స్, మ్యూజికల్ ఫౌంటెయిన్స్, స్నో వరల్డ్, ఇలా ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాద కర వాతావరణం కల్పిస్తున్నట్లు తెలిపారు. అమరావతి మాస్టర్‌ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా ప్రణాళికలు రూపొందించామ న్నారు. రాజధానిలో జరుగుతున్న నిర్మాణాలు, రోడ్ల పనులతో పాటే పచ్చదనం అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. అమరావతిలో పచ్చదనం అభివృద్ధిపై రాయపూడిలోని మున్సిపల్ శాఖ ప్రధాన



కార్యాలయంలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో బుధవారం మంత్రి నారాయణ సమీక్ష చేసారు. ఆ తర్వాత మంత్రి మీడియాతో మాట్లాడారు..

అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించాం. 217 చదరపు కి.మీ మాస్టర్ ప్లాన్‌లో బ్లూ అండ్ గ్రీన్ కు 30 శాతం కేటాయించాం. 34 ట్రంక్ రోడ్లకు ఇరువైపులా 640 కి.మీ మేర, అలాగే సెంట్రల్ డివైడర్‌ల మీద 450 కి.మీ మేర బ్యుటిఫికేషన్, 22 ట్రంక్ రోడ్ల బఫర్ జోన్‌ల్లో 133.31 కి.మీ మేర అవెన్యూ ప్లాంటేషన్, ఎల్పీఎస్ జోన్ల వద్ద 1244 కి.మీ మేర పచ్చదనం అభివృద్ధి చేస్తున్నాం. శాకమూరులో 190 ఎకరాల్లో, మల్కాపురం వద్ద 21 ఎకరాల్లో పబ్లిక్ రిక్రియేషన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. అనంతవరం వద్ద 31 ఎకరాల్లో లంగ్ స్పేస్ పార్కులు, కురగల్లు వద్ద 200 ఎకరాల్లో బయో డైవర్సిటీ పార్కు ఏర్పాటు చేస్తున్నాం. ఇవికాకుండా ఎల్పీఎస్ జోన్లలో 1602 ఎకరాల మేర ఎకరం నుంచి పదెకరాల లోపు విస్తీర్ణంలో పార్కులు నిర్మిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

కృష్ణాయపాలెం రిజర్వాయర్ వద్ద 71 ఎకరాలు, నీరుకొండ రిజర్వాయర్ వద్ద 158 ఎకరాల్లో పచ్చదనం అభివృద్ధి చేస్తున్నాం. శాఖమూరు పార్కులో 30 ఎకరాల్లో అమ్యూజ్ మెంట్ పార్కు అభివృద్ధి చేస్తున్నాం. రిజర్వాయర్‌ల్లో బోటింగ్ డక్, మ్యూజికల్ ఫౌంటెయిన్ అలాగే ఎడ్వంచర్ పార్క్‌లో స్నో వరల్డ్, ఎకో రిసార్ట్స్ లో 10 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బోటింగ్, కాటేజీలు, పబ్లిక్ పార్క్ లో 30 ఎకరాల్లో సైక్లింగ్, వాకింగ్, మ్యూజికల్ ఫౌంటెయిన్, నర్సరీ లో గ్లాస్ డోం ఉండేలా థీమ్ పార్క్ లు, డిస్ ప్లే అండ్ షాపింగ్, కిడ్స్ ప్లే ఏరియా, 20 ఎకరాల ఫ్లవర్ పార్క్‌లో దశావతార ఫ్లవర్ గార్డెన్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాం. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

### రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వేగవంతం

రాజధానికి భూములిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్‌ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా ఇంకా కేవలం 2168 మంది రైతులకు మాత్రమే 7743 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. అలాగే లంక, అసైన్డ్ ప్లాట్లకు సంబంధించి ఇంకా 157 మంది రైతులకు 295 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు రిజిస్ట్రేషన్ కోసం మరింత సమయం కావాలని కోరుతున్నారు. అలాగే ఇంకా రైతులకు 719 ఎకరాల మేర ప్లాట్లు కేటాయించాల్సి ఉందని మంత్రి స్పష్టం చేసారు. రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.900 కోట్లతో పనులు చేపడుతున్నారు. ఆయా పనులకు సంబంధించి సర్వే జరుగుతోందన్నారు. ఇక రైతులకు కేటాయించిన ప్లాట్లలో సరిహద్దు రాళ్లు కూడా త్వరలోనే వేసేలా ఆదేశాలు ఇచ్చామని మంత్రి నారాయణ తెలిపారు.

### ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరింత భూమి అవసరం

రాజధానిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 16,666 ఎకరాల మేర సమీకరణకు ఇప్పటికే ప్రభుత్వం జీవో జారీ చేసిందని మంత్రి నారాయణ చెప్పారు. ఈ భూమి రైల్వే ట్రాక్, రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అయితే ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరికొంత భూమి అవసరం అవుతుందన్నారు. దీనికి సంబంధించి అధికారులు కసరత్తు చేస్తున్నారని మంత్రి చెప్పారు. గతంలో మాదిరిగా ల్యాండ్ పూలింగ్‌పై రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

# పీపీపీ విధానం.. పేదలకు వరం

- అందుబాటులోకి ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు
- పేదలకు మేలు జరుగుతుంటే ఓర్వలేని జగన్ రెడ్డి
- ప్రజలను మోసగించేందుకే కోటి సంతకాల ప్రహసనం
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): పీపీపీ విధానంలో పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పష్టం చేశారు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయంపై వైఎస్‌ఆర్‌సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తున్న విమర్శలను వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు. పీపీపీ విధానం అనేది పేద వర్గాలకు శాపం కాదని.. అనేక లాభాలను చేకూర్చే వరమని ఆయన స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద వర్గాలు, దళిత వర్గాలు, రకరకాల జబ్బులతో బాధపడేవారికి మేలు జరగాలనే ఉద్దేశంతోనే సీఎం చంద్రబాబు ఈ సముచిత నిర్ణయం తీసుకున్నారన్నారు. దీనికి విరుద్ధంగా పేదవాడు రోజురోజుకూ పేదవాడిగానే కుంగిపోవాలి, ధనవంతుడు అత్యున్నత స్థాయికి చేరుకోవాలి అన్నదే జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలి అని విమర్శించారు. ప్రైవేట్ భాగస్వామ్యం ఉన్నా, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉండే ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు, పరీక్షలు ఉచితంగా అందుబాటులోకి వస్తాయి. పెద్ద ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు పెట్టే వైద్యం ఇక్కడ ఉచితంగా దొరుకుతుంది. జగన్ హయాంలో 15-16 ఏళ్లు పట్టే ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణాలు, పీపీపీ ద్వారా కేవలం రెండేళ్లలోనే పూర్తవుతాయి. దీని ద్వారా 10 మెడికల్ కాలేజీలు సిద్ధమై, మొత్తం 1750 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. ఈ విధానం వల్ల కేంద్ర కోటా ద్వారా అదనంగా 220 మెడికల్ సీట్లు పెరుగుతాయి. ఈ సీట్లు పేద వర్గాలకు, దళిత, ఎస్టీ వర్గాల విద్యార్థులకు డాక్టర్లు అయ్యే గొప్ప అవకాశాన్ని ఇస్తాయి. జగన్మోహన్ రెడ్డి పేద వర్గాలకు అన్యాయం జరుగుతుందని అబద్ధాలు చెబుతున్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. పీపీపీ విధానంలో ఫీజులు, రిజర్వేషన్ల నియంత్రణ పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ సంస్థలు వ్యవహరిస్తే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికే



ఉంటుంది.

### కోటి సంతకాల సేకరణ మోసపూరితం

పీపీపీ విధానంలో వైద్య కళాశాలల ఏర్పాటుపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అంతా మోసపూరితమైనదనే వాస్తవం రాష్ట్ర ప్రజలు గమనించాలి. దళితులు, వెనుకబడిన వర్గాల బిడ్డలు డాక్టర్లు అవ్వడం జగన్‌కు ఇష్టం లేదా? ఆయన మనసులో ఏముంది? ఆయన కార్చేది కేవలం మొసలి కన్నీరు మాత్రమే. సీఎం చంద్రబాబు నాయుడు పీపీపీ విధానం అనే 'మేక'ను (పేదలకు మేలు చేసే విధానం) ముందుకు నడిపిస్తుంటే, అది గిట్టని జగన్మోహన్ రెడ్డి అది మేక కాదు 'కుక్క' (నష్టం చేసే విధానం) అని చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది కేవలం ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి చేసే ప్రయత్నం మాత్రమే. ప్రజలను గందరగోళంలో పడేయడానికి, చంద్రబాబుకి మంచి పేరు రాకుండా చేయడానికే ఈ ప్రచారం చేస్తున్నారు. పీపీపీ ద్వారా వైద్య కళాశాలలు పొందిన ప్రైవేట్ సంస్థలు తమ కళాశాలలు, అనుబంధ ఆసుపత్రులకు తప్పనిసరిగా 'ప్రభుత్వ కళాశాల', 'ప్రభుత్వ ఆసుపత్రి' అనే పేర్లను మాత్రమే పెట్టాలి. ఆసుపత్రి పేరు కూడా ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి అనే ఉంటుంది. నిర్ణయాధికారం, నియంత్రణ మొత్తం ప్రభుత్వం దగ్గరే ఉంటుందని వర్ల రామయ్య పునరుద్ఘాటించారు. ఈ పీపీపీ విధానం చైనాతో పాటు, మన దేశంలో కర్ణాటక, ఉత్తరప్రదేశ్ వంటి ప్రాంతాల్లో విజయవంతమైందని ఉదహరిస్తూ సీఎం చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం సర్వదా ఆమోదయోగ్యం అని, ప్రజలు జగన్మోహన్ రెడ్డి మాయమాటలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ నేతల అండతో స్మశాన భూమి కబ్జా

- సర్వే చేసిన భూమి వెబ్‌ల్యాండ్‌లో గల్లంతు
- ప్రజావినతుల్లో ఫిర్యాదుల వెల్లువ - అర్జీలు స్వీకరించిన మంత్ర అనగాని, దేవినేని



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి, టీడీపీ జనరల్ సెక్రటరీ దేవినేని ఉమామహేశ్వర రావు అర్జీలు స్వీకరించారు అన్నమయ్య జిల్లా సంబేపల్లికి చెందిన సుబ్బ రాజు సమస్యను వివరిస్తూ 1997లో ఈనాడు విలేకరుగా పని చేశాను. తమకు సంబేపల్లి గ్రామంలో ప్లాట్ నెంబర్ 81, బ్లాక్ నెంబర్ 100లో ప్రభుత్వం 3 సెంట్ల స్థలం ఇచ్చింది. అయితే గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు. ఈ విషయంపై ప్రశ్నించగా బెదిరిస్తున్నారు. వారిపై చర్యలు తీసు కుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

సత్యసాయి జిల్లా పరిగి మండలం వన్నంపల్లి గ్రామానికి చెం దిన రామాంజనేయరెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్ 183 చెరువు పోరంబోకు వద్ద ఉన్న స్మశాన భూమి విషయమై గ్రామ తహసీల్దార్‌కు అర్జీ ఇవ్వగా కార్యా లయం ఆర్‌సీ నెం:280/8/2024 ద్వారా స్మశానం అదే ప్రదేశం లో ఉన్నట్లు గుర్తించి స్కెచ్ విడుదల చేశారు. గ్రామస్తులు స్వయం గా రూ.25,000 ఖర్చు చేసి చెట్లను తొలగించి శుభ్రపరిచారు. తహశీల్దార్ పరిశీలన తర్వాత స్మశానాన్ని జయమ్మ కుమారుడు చంద్రశేఖర్‌రెడ్డి అనే వ్యక్తి ఆక్రమించాడు. వీరికి స్థానిక వైసీపీ నాయకుల మద్దతు ఉంది. తహసీల్దార్ కూడా వారివైపు నిలుస్తు న్నారు. వారిపై చర్యలు తీసుకుని స్మశాన భూమిని రక్షించాలని కోరాడు.

### భూమిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు

అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం గట్టు గ్రామానికి చెందిన రెడ్డెప్ప గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం సర్వే నం. 1117లో గల మొత్తం 4.53 సెంట్ల భూమి ఉంది. అందులోయ.1.55 సెంట్లు పొరంబోకు భూమిని సుమారు 50సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాం. గతం ప్రభుత్వంలో ఆ భూమిని సాగు చేయకుండా అడ్డుకున్నారు. తమ భూమికి సంబంధించిన ఆధారాలతో కోర్టు వెళ్లగా.. అప్పటి నుంచి సాగు చేసుకోమని చెప్పారు. మరలా ఇప్పుడు కొంతమంది వైసీపీ కోవర్టులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చి తమను భూమిలోకి వెళ్ల కుండా చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### రేకుల షెడ్డు ధ్వంసం..స్థలం కబ్జా

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన షణ్ముఖవర్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 192/1 స్థలం ఉంది. అందులో ఉన్న రేకుల షెడ్డును పడవేసి స్థలాన్ని కబ్జా చేశారు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలి

**కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరమ్ - లాంఛనంగా ఉద్భవ్-2025 ఉత్సవాల ప్రారంభం - గొప్ప మార్పుకు వేదిక: మంత్రి సంధ్యారాణి**

అమరావతి (చైతన్యరథం): గిరిజన విద్యార్థులు చదువు మాత్ర మే కాకుండా సంస్కృతి, సంప్రదాయాలు కూడా నేర్చుకోవాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ వెల్లడించారు. ఈఎంఆర్ఎస్ బాలబాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతి కేఎల్ యూనివర్శిటీ వేదికగా ఉద్భవ్-2025 వేడుకలను కేంద్రమంత్రి తొలిరోజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల కు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాష కూడా ముఖ్యమే అన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్‌పేయి హయాంలో నామకరణం జరిగిందని ప్రస్తావించారు. జవహర్ లాల్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఈఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. క్రీడల్లో కూడా గిరిజన విద్యార్థులు మెరుస్తున్నారన్నారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకు తీయడం. అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగింది. ఎంతో కష్టపడి ఉత్సవాలలో లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తోన్న ఏపీ ప్రభుత్వం, గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లి కార్జున నాయక్‌లను ఆయన అభినందించారు. 6వ జాతీయ ఈఎంఆర్ఎస్ సంస్కృతి, సాహిత్య, కళా ఉత్సవాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేంద్రమంత్రి జువల్ ఓరమ్‌ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సన్మానించారు. వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ఆయనకు బహూకరించారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన




ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. విల్లును పట్టు కుని ఆకాశానికి ఎక్కుపెట్టి సందడి చేశారు. అక్కడే ఏర్పాటైన గిరిజనుల ఉత్పత్తిగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన అరకు కాఫీ స్టాల్‌ను సందర్శించారు. దాంతో పాటు గిరిజనుల ఉత్పత్తి అయిన తేనే బాటిళ్లను పరిశీలించారు.

**గొప్ప మార్పుకు వేదిక : మంత్రి సంధ్యారాణి**

ఉద్భవ్-2025 అంటే వేడుక కాదు..గొప్ప మార్పుకు వేదిక అని ఏపీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. చిన్నారులలోని ప్రతిభ, సృజనాత్మకతను బయటకు తీసి విశ్వాసం నింపాలనేదే లక్ష్యమన్నారు. 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఇంత పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొనే వేదిక ఏపీ కావడం సంతోషకరమన్నారు. 110 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థు లు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికోసం ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఏపీలోని గిరిజన బిడ్డల చదువు, పాఠశాల వసతు లకు మరిన్ని నిధులివ్వాలని కేంద్రమంత్రికి విన్నవించారు. ఈ గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మల్లి కార్జుననాయక్ మాట్లాడుతూ 20 ప్రత్యేక బృందాలను నియమించి పోటీలకు తగిన వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పోటీలకు తగ్గ భోజన, వసతి సదుపాయాలు సిద్ధంగా ఉందన్నారు. కేఎల్ యూనివర్శిటీలో 2 థియేటర్లు, 3 సెమినార్ హాల్స్, 10 తరగతి గదులు, ఓపెన్ ఎయిర్ థియేటర్, పెద్ద సెమినార్ హాల్‌లలో వివిధ కేటగిరీలకు పోటీలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ హసన్ బాషా, నెస్ట్స్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్సవ, టీడీపీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ దారు నాయక్, ఏపీ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, గురుకులం కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్స్ జాయింట్ కమిషనర్ బిపిన్ చంద్ర రటూరీ, కేఎల్ డీమ్డ్ యూనివర్శిటీ డీన్, ప్రొఫెసర్ జీపీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రెండో విడత ల్యాండ్ పూలింగ్

**- సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలి**
**- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ**
**- కమిటీ, కార్యాలయాల ఏర్పాటుపై చర్చ**



గుంటూరు(చైతన్యరథం): అమరావతి రాజధాని కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్ కార్యాచరణపై బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం కోసం రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై అధికారులతో సమావేశం నిర్వహించాం. మొదటి విడత ల్యాండ్ పూలింగ్‌లో ఎంతో మంది రైతులు భూములు ఇచ్చారు. ఇప్పటికే అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రైతులు ఇచ్చిన భూములకు ఇంకా విలువ పెరగాలి అంటే ఇక్కడ ఎకనామిక్ డెవలప్‌మెంట్ జరగాలి. అలా జరగాలి అంటే ఇంకా ప్రపం చస్థాయి సంస్థలు నెలకొల్పాలి. అంతర్జాతీయ స్థాయిలో ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అభివృద్ధి కావాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో రెండో విడత ల్యాండ్ పూలింగ్ చేయాలని సూచిం చారు. ఈ ల్యాండ్ పూలింగ్‌కు సంబంధించి అధికారుల నియా మకం, కార్యాలయాల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిపారు. రెండో విడత కూడా ల్యాండ్ పూలింగ్ పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆ కమిటీలో కూడా కూడా మంచి అధికారులు నియమించాలని సూచించినట్లు తెలిపారు.

**మంగళగిరి-తాడేపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం**

మంగళగిరిలోని కార్పొరేషన్ కార్యాలయంలో మంగళగిరి - తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారాయణ సమీక్షించారు. ఆత్మకూరులో ఉన్న ఎంటీఎంసీ కార్పొరేషన్‌కు చెందిన కంపోస్ట్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నాం. మొత్తం 1167 కోట్లతో 513 కిమీ మేర డ్రైనేజీ నిర్మించనున్నట్లు తెలిపారు. హైబ్రిడ్ యాన్యుటీ విధానంలో సీఆర్డీఏ, ఎంటీఎంసీ నిధులతో కలిసి పనులు చేపడతాం. మంగళగిరి నుంచి రాజధాని అమరావతిలోకి వెళ్లే రోడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త వస్తుంది. గత చెత్త ప్రభుత్వం పన్ను వేసి 85లక్షల టన్నుల చెత్త వదిలి వెళ్లిపోయింది. 2014-19 మధ్య రాష్ట్రంలో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం 8 ప్లాంట్లను రద్దు చేసింది. మా ప్రభుత్వం రాగానే తిరిగి ప్లాంట్ల ఏర్పాటు ప్రారంభించాం. ఇళ్లలో నుంచి వచ్చే కూరగాయల వ్యర్థాలు, చికెన్ వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు వేస్టటు ఎనర్జీ ప్లాంట్లు, బయో గ్యాస్ ప్లాంట్లు, కంపోస్ట్ యార్డుల ద్వారా ఘన వ్యర్థాలను పూర్తిగా ప్రాసెస్ చేస్తామని తెలిపారు.

## రైతు ఆదాయం పెంపుతోనే రాష్ట్రం సుభిక్షం

**- అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశాం - 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం**
**- రైతులకు మద్దతు ధర కల్పించాం - రైతన్నా మీకోసంలో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): రైతుల ఆదాయం పెంచడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభు త్వం కృషిచేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీ పట్నం గుండుపాలెంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పిం చారు. ఎన్టీఆర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. పశువులకు దాణా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై చైతన్య పరచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంతో పాటుగా, వాణిజ్య పంటల ద్వారా మెరుగైన ఆదాయం సమకూర్చే అవకాశం కలు గుతుందన్నారు. డిమాండ్ ఆధారిత వ్యవసాయం దిశగా అడుగు లు వేయాలి. బొప్పాయి, జామకాయ, జీడి మామిడి లాంటి హార్టీ కల్చర్ పంటల వైపు నడవాలి ఎరువుల వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. ఆర్గానిక్ పంటలవైపు రైతులు అడుగేయాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపైనా రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. తీర ప్రాంతంలో కోల్డ్ స్టోరేజీ కేంద్రం కూడా లేకపోవడం బాధాకరం. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. గత ఐదేళ్లు నీటి పారుదల రంగాన్ని నాశనం చేశారు. కూటమి రాగానే అన్ని కాలువలను శుభ్రం చేసుకున్నాం. ప్రభు త్వం నుంచి నిధులు వచ్చేలా కృషిచేస్తాను. గతంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి లక్ష్యాన్ని దెబ్బతీశారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చాక పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృ ష్ణ, గొర్రెపాటి గోపీచంద్, మచిలీపట్నం రూరల్ మండలాధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్(నాని), రైతు అధ్యక్షుడు గోపు సత్యన్నారా యణ, పీఏసీఎస్ అధ్యక్షులు తుమ్మాటి బసవ శంకరరావు, నీటి సంఘాల అధ్యక్షులు వెంకయ్య, లంకె నారాయణప్రసాద్, సోమశేఖర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని నరసిం హారావు తదితరులు పాల్గొన్నారు.

## భూములు దానమిచ్చిన చరిత్ర మాది

**- కబ్జా చేసిన ఘనత కాకాణి కుటుంబానిది**
**- ఉదారంగా వదిలేసిన భూమి అమ్ముకుంటామా?**
**- మట్టి రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేస్తే కడుపు మంటా?**
**- కాకాణీ...ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి**
**- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం**



నెల్లూరు(చైతన్యరథం): తమ కుటుంబానికి రూ.60 కోట్ల విలువైన భూములు దానమిచ్చిన భూములు దానమిచ్చిన చరిత్ర ఉందని ..భూములు కబ్జా చేసిన చరిత్ర కాకాణి కుటుంబానిదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి దూషణలు, అడ్డగోలు ఆరోపణలు తదితర అంశాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన బుధవారం నెల్లూరు రూరల్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దాత అల్లూరు శంకర్‌రెడ్డి తన స్నేహితుడు డబ్బుగుంట రమణయ్య పేరుతో 48 సెంట్ల పట్టా భూమిని వెంకటాచలం మండలం కాకుటూరు శివాలయం నిర్వహణ కోసం దశాబ్దాల క్రితం రాసిచ్చారు. మహాశివుడికే నేను శఠగోపం పెట్టానంటూ, రూ.కోటి తీసుకుని శివుడి భూమిని అమ్మేశానని కాకాణి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. 2005లో స్వర్ణచతుర్భుజి రోడ్డు నిర్మాణం జరిగేటప్పుడు హైవే కోసమని 8 సెంట్లు సేకరించారు..దానికి సంబంధించి ఇంకా పరిహారం కూడా అందలేదు. గుడికి, హైవేకి మధ్య మరో 8 సెంట్లు భూమి ఉంది. గుడి ఆవరణలో 15 సెంట్లు ఉంది. శివాలయానికి దక్షిణాన గతంలో 15 సెంట్లలో మట్టి రోడ్డు ఉండేది..మరో 2 సెంట్లు జైన్ టెంపుల్ భూమిలో కలసి ఉంది. ఎన్నో ఏళ్లుగా గుడికి దక్షిణాన ఉన్న మట్టి రహదారిని సిమెంట్ రోడ్డుగా మార్చారు..ఈ రోడ్డుకే శివాలయం గేటు కూడా ఉంది. సిమెంట్ రోడ్డు వేసి గుడికి తూర్పు వైపున 3 సెంట్లు భూమి ఇవ్వడంతో పాటు దేవస్థానం అభివృద్ధికి రూ.40 లక్షలు ఇస్తున్నారు. శివాలయం భూమిలో ఒక్క సెంటు కూడా ఎవరికీ రిజిస్టర్ కాలేదు. కాకాణి దృష్టిలో మట్టి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మార్చడం తప్పు.. గుడి అభివృద్ధికి రూ.40 లక్షలు ఇవ్వడం తప్పు..3 సెంట్లు భూమి గుడికి ఇవ్వడం తప్పయిపోయింది. మా తాతకు నలుగురు కుమారులైతే అందరూ ఉమ్మడి కుటుంబంగా ఉండే వారు..మా పెద్దనాన్న సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డి స్వాతంత్ర్యపోరాటంలో జైలుకెళ్లి వచ్చారు. ఆయనకు అప్పట్లో ప్రస్తుత కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ పెద్దచెరుకూరులో 5 ఎకరాల భూమి ఇచ్చారు. పేదలు నివాసం ఉంటున్న మిక్సిడ్ కాలనీగా ఏర్పడిన ఆ భూమి ప్రస్తుత విలువ ఎకరా రూ.4 కోట్లు పైనే..చిన్నాయన రాధాకృష్ణారెడ్డి నగర శివారులోని రావూరువారి కండ్రిగలో 5.5 ఎకరాల భూమిని గిరిజన కాలనీకి ఇచ్చారు. 12వ డివిజన్ పరిధిలోని అల్లీపురంలో కోడూరు రోడ్డు పక్కనే సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలకు 2.5 ఎకరాలు, పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అర ఎకరా భూమి ఇచ్చాం...ఈ భూమి విలువ ఎకరా రూ.8 కోట్ల పైనే. కార్పొరేషన్ పరిధిలోనే ఉన్న 1వ డివిజన్ నవలాకులతోటలో మైపాడు రోడ్డు పక్కనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎకరా భూమి ఇచ్చాం...ఈ భూమి విలువ కూడా రూ8 కోట్లకు పైగా ఉంటుంది. మొత్తం కలిపి 14.5 ఎకరాలను ప్రజల కోసం అప్పగించాం..ఆ భూముల విలువ ఎంత తక్కువనుకున్నా రూ.60 కోట్ల పైనే. కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన కుటుంబం ప్రజలకు ఏమి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మీ కబ్జాల చరిత్ర అందరికీ తెలిసిందేనని కౌంటర్ ఇచ్చారు.

# సుపరిపాలనే ధ్యేయంగా సంక్షేమ కార్యక్రమాలు

- అన్నదాతలకు భరోసా కల్పించేందుకే రైతన్న కోసం
- నేడు జిల్లా వ్యాప్తంగా డీడీవో కార్యాలయాల ప్రారంభం
- ఈనెల 5న జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటీఎం
- జిల్లాల పునర్విభజన అభ్యంతరాలు సీఎం దృష్టికి తీసుకెళ్తాం
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమ్మిళతం చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ నెలలో పెద్దఎత్తున ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం నెల్లూరు సంతపేట క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. బుధవారం నుంచి రైతన్న కోసం, గురువారం అన్ని నియోజకవర్గాల్లో డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాల ప్రారంభోత్సవం, 5న మెగా పేటీఎం కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ పంచాయ తీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు పాలనను మరింత సులభతరం చేయడం కోసమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్ కేంద్రాల్లో డివిజనల్ అభివృద్ధి కార్యాలయాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని చెప్పారు. ఆత్మకూరులో డీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను పాల్గొంటునట్లు మంత్రి వెల్లడించారు. నెల్లూరులో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఈనెల 5న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో మెగా పేటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) నిర్వహణకు లోకేష్ ఆదేశాలు జారీచేశారని, పండుగ వాతావరణంలో నిర్వహించేందు కు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గం చేజర్లలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగే కార్యక్రమంలో తాను పాల్గొంటానని, ఆయా నియోజవర్గాల్లో ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారని మంత్రి చెప్పారు. పార్టీ బలోపేతం కోసం ఆత్మకూరు నియోజకవర్గానికి 8 మంది పరిశీలకులను నియమించినట్లు మంత్రి చెప్పారు. జిల్లాల పునర్విభజనపై అభ్యంతరాలు తెలిపేందుకు 30 రోజుల గడువును ప్రభుత్వం ప్రకటించిందని, ఈలోగా ప్రజలు, ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అన్ని విష యాలను కూలంకషంగా చర్చించిన తదుపరి సీఎం చంద్రబాబు తుది నిర్ణయం ప్రకటిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, బొల్లినేని గిరినాయుడు, కేవశ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతలో ఏపీ దేశానికే ఆదర్శం

**- అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, డ్వాక్రా గ్రూపులకు రుణాలు**
**- డ్వాక్రా సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత**

మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మహిళా సంక్షేమం, సాధికారతలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత పేర్కొన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో బుధ వారం మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమం త్రి చంద్రబాబు ఎప్పుడూ మహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధిగా భావిస్తారని, ఆ దిశగా సూపర్‌సిక్స్ హామీలను ఇచ్చిన మాట తప్ప కుండా నెరవేరుస్తూ సూపర్ హిట్ చేశారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళల పొదుపు నిధులను కూడా దోచుకుందని, వారిని కేవలం రాజకీయ కార్యకర్తలుగానే వాడు కుందని మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పావలా వడ్డీ రుణాలను రూ.5 లక్షలకు పెంచడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వడ్డీ రహిత రుణాలు అందిస్తుందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా చిరు వ్యాపారస్తులు, విద్యార్థినులు నెలకు రూ.1,500 నుంచి రూ.3,000 వరకు ఆదా చేసుకుంటున్నారని అన్నారు. "తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా ఇంట్లో ఎంతమం ది పిల్లలు ఉన్నా అందరికీ సహాయం అందేలా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో నగదు జమ చేశామని, ఇది దేశంలోనే అరుదైన కార్యక్రమమని పేర్కొన్నారు. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంటింటా పింఛన్లు అందిస్తూ మహిళల కళ్లల్లో వెలుగులు నింపా మని చెప్పారు. అంగన్‌వాడీ రంగంలో గత ప్రభుత్వం 54 రోజుల ధర్నాను కిరాతకంగా అణిచివేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం 8 నెలల్లోనే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రాట్యుటీని అమలు చేస్తూ 2025-26 బడ్జెట్‌లో రూ.60 కోట్లు కేటాయింపు చేసిందని ప్రకటించారు. గుజరాత్, కర్ణాటక తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో రాష్ట్రంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను రూ.250 నుంచి రూ.11,500కు పెంచింది చంద్రబాబేనని, గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. మహిళల భద్రత కోసం "శక్తి" యాప్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడూ మహిళలను తన మానస పుత్రి కలుగా భావిస్తారు. వారి అభివృద్ధితోనే రాష్ట్రం బాగుంటుందనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాబోయే రోజుల్లో మహిళా సంక్షేమానికి మరింత ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక కార్యక్ర మాలు అమలు చేస్తామని తెలిపారు.



# అమరావతిపై దాడి..రాష్ట్ర అభివృద్ధిపై దాడే

**- జగన్‌రెడ్డి అండ్ కో విషం కక్కుతోంది**
**- రైతుల త్యాగాల పునాదిపై రాజధాని వెలిసింది**
**- వైసీపీ, నీలి మీడియా దుష్ప్రచారం సిగ్గుచేటు**
**- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**



మంగళగిరి (చైతన్యరథం): అమరావతిపై వైసీపీ, దాని అనుబం ధ పత్రిక సాక్షి రాస్తున్న విషపు కథనాలు యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమేనని మాజీ మంత్రి దేవినేని ఉమా మహే శ్వరరావు ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. సగం సగం జ్ఞానం తో వైసీపీ నాయకులు ప్రజా రాజధాని గురించి మాట్లాడుతు న్నా రని మండిపడ్డారు. అమరావతిపై జగన్ మాట్లాడే ముందు 3000 మంది రైతులు 1631 రోజుల ఉద్యమం గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు 272 మంది అమరావతి రైతులు గుండె లాగి మరణించారు. సుమారు 400 కేసులు పెట్టారు. రైతులను తీవ్రంగా విమర్శించారు. పోలీసుల బూటు కాళ్లతో తన్నించారు. రైతులు నిరాహార దీక్ష చేస్తుంటే.. వారు కనిపించ కూడదని పరదాలు చాటునా దొంగతనంగా అసెంబ్లీకి వెళ్లారు. ఇప్పటికీ అమరావతిపై అదే కక్ష సాధిస్తున్నారు..అక్కడ అభివృద్ధి జరగకుండా.. రైతులు భూములు ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో కేంద్ర మంత్రి నిర్మాల సీతారామన్ చేతుల మీదుగా 15 బ్యాంక్ కార్యాలయాలకు శంకుస్థాపన చేస్తే.. ఆమెపై విమర్శలు చేస్తున్నారు.. అమరావతిపై తప్పుడు వార్తలు రాస్తే..చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు.

### రైతుల త్యాగాల పునాదిపై అమరావతి వెలిసింది

అమరావతిలో రైతు సమస్యలను పరిష్కరించడానికి మంత్రి నారాయణ, ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌లతో త్రిసభ్య కమిటీ వేశారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు జగన్ అడ్డుపడా లని చూస్తే.. రైతులను ఒప్పించి శరవేగంగా పనులు మొదలు పెట్టాం. ప్రతీ 15 రోజులకు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గుర్తు చేశారు. అమరావతిలో 16 వేల మంది కార్మికులు రాత్రి పగలు అని తేడా లేకుండా శ్రమిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 26 నాటికి ఎన్జీవో, ఎమ్మెల్యేల క్వార్టర్స్, అధికారుల భవన నిర్మా ణాలు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేస్తుంటే దానిపై జగన్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్ తనపై పెట్టిన అక్రమ కేసులు గురించి మాట్లాడారు. రైతుల భూముల త్యాగాల పునాదులపై అమరావతి వెలిసిందని.. దానిని ఆపడం ఎవరితరం కాదని వ్యాఖ్యానించారు.

### నాడు చంద్రబాబును హేళన చేశారు

అమరావతిలో మిగులు భూములను అమ్మగా వచ్చిన డబ్బుల తోనే అప్పులు చెల్లిస్తాం. మిగిలిన సంపద అన్ని జిల్లాలకు విస్తరిస్తా మని చెప్పారు. చంద్రబాబు దార్శనిక దృష్టితో ఆనాడు సైబరాబాద్ లో భూములు ఇస్తే.. వైఎస్, పలువురు నాయకులు అనేక ఆరోపణలు చేశారు. నేడు ఆ భూములు ధరలు రూ.150 కోట్లు పలుకుతున్నాయి. లక్షల సంఖ్యలో యువత ఉపాధి పొందుతున్నా రు. వేల కోట్లలో కేంద్ర, రాష్ట్రాలకు ఆదాయం వస్తోంది. దేశ విదేశాల్లో తెలుగు యువత ఉద్యోగాలు పొందుతున్నారు. భవిష్యత్ లో అమరావతిలో కూడా ఇలానే భూముల రెట్లు పెరిగి ఉద్యోగ కల్పనకు గనిగా అమరావతి మారుతుందని తెలిపారు.

### మెడికల్ కాలేజీలు గురించి మాట్లాడం విడ్డూరం

శాసనసభకు వచ్చి మాట్లాడని దౌర్భాగ్య స్థితిలో జగన్ ఇవాళ ఉన్నాడని మండిపడ్డారు. ఒక ఎమ్మెల్యేగా ఈ 17 నెలల్లో ఒక పిం ఛన్ ఇంటికి వెళ్లి ఇచ్చావా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి 18 నెలలోనే రూ.53 వేల కోట్లపైగా పింఛన్లు పంపిణీ చేశాం. ఏ అర్హతతో 2029 ఎన్నికల్లో ఓటు హక్కు అడుగుతారని జగన్‌రెడ్డిని ప్రశ్నించారు.

పులివెందులకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. జగన్ ఐదేళ్లు పరిపాలించి 10 లక్షల కోట్లు అప్పు చూపించాడని విమర్శించారు. ఎయిమ్స్‌కు మంచి నీళ్లు ఇవ్వని ఆయన.. మెడిక ల్ కాలేజీలు గురించి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మెడిక ల్ కాలేజీలు కోసం కోటి సంతకాలు సేకరించిన వైసీపీ.. మీడి యాకు ఇవ్వకుండా ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. ఒక్కొక్క మెడికల్ కాలేజీల్లో రూ.50 కోట్లు కుంభకోణాలకు వైసీపీ నాయకు లు పాల్పడ్డారని ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్ కృషితో నేడు రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతుంటే.. అవి జగన్ తీసుకొచ్చిన ట్లు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

పేద విద్యార్థుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమంపై..

## సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి
- మూడు కుటుంబాలకు 'సాంత్వన' చెక్కులు పంపిణీ




అమరావతి (చైతన్యరథం): పేద విద్యార్థుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. అనారోగ్యంతో మరణించిన డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాలు, సాంఘిక సంక్షేమవసతి గృహాల విద్యార్థుల కుటుంబాలకు భరోసాగా సాంత్వన పథకం కింద రూ. 3 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారన్నారు. ఈ మేరకు ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులకు ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున మొత్తం రూ. 9 లక్షలు తాడేపల్లిలోని ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యాలయంలో బుధవారం మంత్రి డా. స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో సాంత్వన పథకం తీసుకొచ్చామన్నారు. సాంత్వన పథకం కింద రూ.5 కోట్లతో నిధి ఏర్పాటు చేశాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా పేద విద్యార్థులకు ఇలాంటి పథకం లేదన్నారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధకు ఇదే నిదర్శనమని మంత్రి డా.స్వామి అన్నారు.

## రైతులు దేశానికి వెన్నుముక

- కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు అత్యధిక ప్రాధాన్యత
- రాష్ట్రానికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు
- రైతన్నా..మీకోసం కార్యక్రమంలో హెూంమంత్రి అనిత




ఎస్ రాయవరం (చైతన్యరథం): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటోందని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతన్నా మీకోసం-రైతు వారోత్సవాలలో భాగంగా మంత్రి అనిత బుధవారం అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. రైతులతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలు, అవసరాలు, సాగు పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా అధికారులతో మంత్రి అనిత చర్చించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు, అధికారులు హెూం మంత్రిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకగా అభివర్ణించారు. రైతులకు అండగా ప్రభుత్వం ఉందనే భరోసా ఇవ్వాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందంటూ, ఇందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఏడాదిలో కనీసం 50 శాతం సేంద్రియ వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమలపాకుల రైతులకు అధికంగా నష్టపరిహారం అందజేశామని గుర్తు చేశారు. తరువాత బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా మహిళా సహకార సంఘ సభ్యులకు రూ.2,54,000 చెక్కును హెూం మంత్రి అనిత అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ప్రోత్సాహం

### పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుదే: రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధ వారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోను గుంట్ల కోటేశ్వరరావు, దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ దివ్యాంగులు సంకల్పాన్ని అవకాశాలుగా మార్చుకునే దిశగా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం 17 నెలల్లో విభిన్న ప్రతిభావంతులను ఎలా ఆదుకోవాలని ఒక కార్యాచరణ రూపొందించి క్షేత్ర స్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. మొద టి సంతకంతోనే సాధారణ దివ్యాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచారు. డయాలసిస్ చేయించుకుంటున్న వారికి రూ.10,000 చేశారు. పూర్తిగా మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 చేశారు ఇది చంద్రబాబు నిబద్ధతకు నిద ర్శనం. వారిని వ్యాపారాలు, వివిధ రంగాలలో పైకి తీసుకురావ డానికి ప్రభుత్వం అనేక కార్యక్రమా లు చేపడుతోంది. త్రీ వీలర్ వెహికల్స్ (త్రిచక్ర వాహనాలు) కోసం దరఖాస్తు చేసుకోమని మంత్రి డోలా చెప్పారు. వాహనాల



విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్థిక మంత్రితో మాట్లాడి రవాణా, వ్యాపారా ల్లో ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. దేవినేని ఉమ మాట్లాడుతూ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపా రు. ప్రపంచ వ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో దివ్యాంగు లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చంద్ర బాబు ఆధ్వర్యంలో దివ్యాంగులను పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని, ట్రై సైకిల్స్ వంటి అవసరాలను తీరుస్తోందని పేర్కొన్నారు. పెన్షన్లు రూ.3 వేల నుంచి 6 వేలకు పెంచి దివ్యాంగులు అభివృద్ధికి కృషి చేశారు. అర్హులైన వారందరిని గుర్తించి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ బాధ్యత తీసుకున్నారు. ప్రభుత్వ పరంగా వారికి అన్నీ అందు తాయని తెలిపారు. గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్ సౌకర్యాన్ని అన్న ఎన్టీఆర్ మొదట రూ.30తో ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుతం పెన్షన్లను పెంచిన చంద్రబాబు దివ్యాంగుల ఆత్మబంధువు అని కొనియాడారు. గత ఐదేళ్లుగా దివ్యాంగుల పండుగను జరపడానికి జగన్‌రెడ్డి నిర్వహించేందుకు ముందుకు రాలేదు. నేడు కూటమి ప్రభుత్వంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల నిర్వహిస్తున్నారు. ఇది కూటమి ప్రభుత్వా నికి దివ్యాంగులపై ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. దివ్యాంగుల కార్పొరేషన్ ఛైర్మన్ నారాయణ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం దివ్యాంగులను పూర్తిగా విస్మరించిందని, బ్యాక్‌లాగ్ పోస్టులు, అవసరమైన పరికరాలు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పండుగను ఒక వేడుకలాగా నిర్వహిస్తోందని తెలిపారు.

## అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం

### పంచ సూత్రాలతో మేలు చేసే కార్యక్రమాలు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా "రైతన్న మీకోసం" వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.. రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేసిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపేందుకు తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వర్చువల్ విధానంలో అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ మండలం గొర్ల ముదివేడు రైతు సేవా కేంద్రం నుంచి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడురోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిం చామని, అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువచ్చామన్నారు. వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందని. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టిందన్నారు. నవంబర్ 24 నుంచి 29 వరకు ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లి బుధవారం రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టామన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటిం చాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచ సూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు.

## ప్రకృతి వ్యవసాయం చేసి పంట అందిస్తా

### లాభదాయకంగా ఉండే పంటలు వేయాలి: గృహ నిర్మాణ మంత్రి కొలుసు



నూజివీడు (చైతన్యరథం): నియోజకవర్గంలో 40 ఎకరాల్లో సొంత ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేసి పంటను రైతులకు అందిస్తానని గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నూజివీడు నియోజకవర్గం ఆగిరపల్లి మండలం నెక్కలం గొల్ల గూడెం గ్రామంలో నిర్వహించిన రైతన్న కోసం కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. తొలుత ప్రకృతి వ్యవసా య శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసు న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గత వ్యవసాయానికి నేటి వ్యవసాయా నికి చాలా తేడా ఉందని రైతులు లాభసాటి పంటలు వేయాలని సూచించారు. ప్రస్తుతం కాలంలో కూలీల కొరత ఎక్కువగా ఉన్నందున యాంత్రిక శక్తి ఉపయోగించుకోవాలని కోరారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా సాగు చేస్తే నీటి వినియోగం తగ్గి లాభసా టిగా ఉంటుందన్నారు. రైతులు ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం, ఆధునిక వ్యవసాయం అలవాటు చేసుకోవాలని కోరారు. ఖరీఫ్‌లో మునుపె న్నడూ లేని విధంగా నియోజకవర్గ పరిధిలోని చెరువులను నీటితో నింపామని, రైతులంతా ఆనందంగా పంటలు విత్తారని తెలిపారు. గత 18 నెలల కాలంలో సుమారు రూ.200 కోట్లతో నియోజక వర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. త్వరలో చింతల పూడి కాలువ పనులు పూర్తి చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామ లంగా తీర్చిదిద్దుతా మని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఎకరా కు నీరందించాలని, ప్రతి గింజ ప్రభుత్వం కొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వినూత్న, అగ్రికల్చర్ జేడీ అబీబ్ బాషా, తహశీల్దార్ ప్రసాద్, వ్యవసాయాధికారులు, మండల టీడీపీ అధ్యక్షులుడు వేణు, రఘు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన

• ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వం విప్ తోయక జగదీశ్వరి



కురుపాం (చైతన్యరథం): ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించే లక్ష్యంతో గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. సుమారు 70 లక్షలు ఖర్చుతో నిర్మించబోయే ఈ ట్యాంకు పూర్తయిన తరువాత మండల కేంద్రంలోని పలువురు ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, నీటి సమస్యలను నివారించేందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో తాగునీటి సదుపాయం బలోపేతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కడ్రక కళావతి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, బీజేపీ మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్‌రావు, స్థానిక సర్పంచ్ బి.గౌరిశంకరరావు, నాయకులు చిన్న, రాజేష్, రామారావు, ప్రసాద్, దొరబాబు, లక్ష్మీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నాగేశ్వరరావు, ప్రవీణ్ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

• రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం

• రైతన్న-మీకోసం కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): రైతు సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రైతులకు అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం పణుకుపేట గ్రామంలో రైతన్న-మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పంట పొలాల్లో డోన్ సాయంతో క్రిమిసంహారిక మందులు జల్లే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నదుల అనుసంధానం, ఎత్తిపోతల పథకాలు ద్వారా సాగునీటి సరఫరా చేసే అంశాలను మొట్టమొదట చంద్రబాబునాయుడే రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుతం డోన్ విధానాన్ని అమలు చేశారన్నారు. రైతును ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మొదటి రెండు విడతల్లో చెరో రూ. 7,000 చొప్పున రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు సంక్రాంతికి మరో 6000 అందజేస్తూ ఏడాదికి రైతుల పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 20,000 అందజేసే ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకున్నారని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రైతుల పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు సస్యశ్యామలంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కిడారి

పాలకొండ (చైతన్యరథం): బామినిలో మెగా టీచర్స్ -పేరెంట్ మీటింగ్ ఏర్పాట్లను మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పరిశీలించారు. డిసెంబర్ 5వ తేదీన నిర్వహించబోతున్న మెగా టీచర్స్-పేరెంట్ మీటింగ్ నేపథ్యంలో కీలక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమానికి హాజరు కానుండడంతో, హెలిపాడ్ ఏర్పాట్లు, పాఠశాల ప్రాంగణంలో జరుగనున్న సమావేశ వేదికలు, అలాగే కార్యకర్తల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను కిడారి శ్రావణ్ కుమార్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.

# స్పీకర్ చొరవతో మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వవైభవం

•అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు..

• క్రీడా ప్రాంగణాలు, మౌలిక వసతుల కల్పనకు ఆదేశం



మాకవరపాలెం (చైతన్యరథం): మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి, చింతకాయల అయ్యన్నపాత్రుడు నడుం బిగించారు. గతంలో అక్టోబర్ 24వ తేదీన కళాశాలను సందర్శించిన ఆయన, కళాశాల పూర్వ వైభవానికి తన వంతుగా రూ. ఒక లక్ష విరాళం ప్రకటించడంతో పాటు, రూ.40 లక్షల నిధుల సమీకరణకు హామీ ఇచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో దాతలు ముందుకు రావడంతో, సేకరించిన విరాళాలతో కళాశాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆయన మరోసారి కళాశాలను స్వయంగా సందర్శించి, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. కళాశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా నూతన గేటు నిర్మాణం, పటిష్టమైన ప్రహరీ గోడ, శిథిలమైన పాత భవనాల తొలగింపు , కళాశాల భవనాలకు రంగులు వేయడం వంటి పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల క్రీడా వికాసం కోసం షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టుల ఏర్పాటుతో పాటు కళాశాల గ్రౌండ్‌ను బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని, స్థానిక నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు. అలాగే, అభివృద్ధి చేసిన కళాశాలను కాపాడుకునే బాధ్యత స్థానిక ప్రజలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కళాశాల సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతన్నలకు భరోసాగా కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుంది : ఎమ్మెల్యే వెనిగండ్ల



గుడివాడ (చైతన్యరథం): రైతాంగానికి కూటమి ప్రభుత్వం అన్నివేళలా భరోసాగా ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు పరిసర గ్రామాల్లో 'రైతన్నా... మీకోసం' కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ఉదయం నిర్వహించారు నిర్వహించారు. మోటూరు గ్రామ రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు "రైతన్న సేవలో - మన మంచి ప్రభుత్వం" ప్రచార పత్రికలను పంపిణీ చేశారు. పర్యటనలో రైతులు చెప్పిన సమస్యలపై అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము రైతులను ఉద్దేశించి మాట్లాడారు.... ధాన్యం కొనుగోళ్లపై ఆందోళన చెందనవసరం లేదని, ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానికంగా రైతాంగం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని రైతాంగానికి కూటమి నాయకత్వం అండగా ఉంటుందని ఈ సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాము సూచించారు.

# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ కృషి



శ్రీకాకుళం (చైతన్యరథం): విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నరసన్నపేటఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు పేర్కొన్నారు.అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జడ్పీ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలని కోరారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్లు 3000 నుంచి 6000 కు పెంచి మరింత చేదోడుగా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన లాప్టాప్లను, మరిన్ని ఉపకరణాలను వారికి అందజేసి ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. వివిధ క్రీడలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు ప్రశంసా పత్రాలను బహుమతులను అందజేశారు. ప్రత్యేక బ్రెయిలీ లిపితో కూడిన సెల్ఫోన్లను కూడా అందజేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో సిఎస్ఆర్ నిధులతో, కేంద్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ సంయుక్త సహకారంతో జిల్లాకు అవసరమైన ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే సొంగా



చింతలపూడి (చైతన్యరథం): లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో భవిత అత్యంత ప్రతిభావంతుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజ అభివృద్ధిలో అత్యంత ప్రతిభావంతులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని. అన్ని రంగాలలో ప్రతిభావంతులకు మన కూటమి ప్రభుత్వం చేయూతను అందిస్తుందని తద్వారా అవకాశాలు అందిపుచ్చుకోగలుగుతున్నారని అన్నారు. వీరిపట్ల చిన్నచూపు తగదని.. సమాజ శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరు వీరిపట్ల ప్రేమను చూపి సాధ్యమైనంత పెద్ద స్థాయిలో వీరందరూ ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## రాజానగరంలో రైతన్నా నీకోసం

### పాల్గొన్న రుడా చైర్మన్ బొడ్డు రమణ చౌదరి

రాజానగరం, (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలోరుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి "రైతన్నా మీకోసం" కార్యక్రమం నిర్వహించారు. రైతుల సమస్యలు, పంటల అభివృద్ధి, ప్రభుత్వ సహాయ పథకాల అమలు వంటి పలు అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు.





**ఏలూరు శాసనసభ్యుడు బడేటి రాధాకృష్ణయ్య చొరవతో నూతనంగా నిర్మిస్తున్న వంగాయగూడెం నుండి క్యాన్సర్ హాస్పిటల్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాధాకృష్ణయ్య పరిశీలించారు. ఆయనతో పాటు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు పాల్గొన్నారు.**

## ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలి

ఒంగోలు, (చైతన్యరథం): నగరంలోని 21వ డివిజన్ ఎన్జీవో హౌమ్ ప్రాంతంలో కొంత మంది ప్రజలు రోడ్డు వసతి లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని మున్సిపల్ అధికారులతో కలిసి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్దన్ తెలియజేస్తూ ఆక్రమణలు అన్ని తొలిగించి ప్రజలు నడవటానికి ఇబ్బంది లేకుండా 6 అడుగుల రోడ్డు ఒక్క నెలలో పూర్తి చేసి ఏర్పాటు చేయాలి అన్ని అధికారులకు ఆదేశించారు. నష్టపోతున్న ప్రజలకు టీడీఆర్ బాండ్లు రూపంలో వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటేశ్వరావు, డివిజన్ పొన్నారసు మురళి, అధికారులు అధ్యక్షులు బాబురావు, కాశీరావు, పాల్గొన్నారు.

## జలదంకిలో రైతన్నా మీకోసం

జలదంకి, (చైతన్యరథం): వింజమూరు సబ్‌డివిజన్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమంలోఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్న రైతు



సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థులకు తెలియజేస్తూ, రాష్ట్రం ఆర్థిక పరంగా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని మన రైతు ప్రభుత్వం నిబద్ధతతో అమలు చేస్తోందని అన్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది



విజయవాడ (చైతన్యరథం): 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, తాను ఈ సెంట్రల్ యోజకవర్గంలోని శాసన సభ్యుడైనప్పటి నుండి, దివ్యాంగుల జీవితాల్లో అద్భుతమైన మార్పులు వచ్చాయని, గతంలో ఎన్నడూ లేని విధంగా వారికి ఒక ధైర్యం, ఒక ఆత్మ నిర్భరం చేకూరిందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 64 డివిజన్ కండ్రిక డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవి కుమార్ ఆధ్వర్యంలో 100 మంది వికలాంగులకు నెలరోజుల సరిపడ సరకులను అందించారు. అనంతరం బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... గతంలో దివ్యాంగులకు కేవలం 500 రూపాయల పింఛను మాత్రమే లభించేదని, కానీ కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు కృషితో ఆ పింఛను ఏకంగా 6,000 రూపాయలకు పెంచి, ఆ పింఛను పంపిణీ కూడా ఎంతో క్రమబద్ధంగా ప్రతినెలా ఒకటో తారీఖున ఉదయం 6 గంటలకే ఇంటింటికీ వెళ్లి పింఛను అందిస్తున్నామని, ఈ సౌలభ్యం వల్ల దివ్యాంగులు తమ రోజువారీ అవసరాలను తీర్చుకోవడమే కాకుండా, సమాజంలో గౌరవంగా జీవించడానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. ఇవాళ దివ్యాంగుల కోసం ప్రభుత్వం అనేక ఉచిత పథకాలను అమలు చేస్తోందని, తమ ప్రభుత్వం చెవిటి మిషన్లను ఉచితంగా అందిస్తున్నామని, ట్రై సైకిల్స్ (ట్రై-సైకిల్స్) కూడా ఉచితంగా ఇస్తున్నామని, పూర్తి అంగవైకల్యం ఉండి, చేతులతో బళ్ళు తొక్కలేని వారికి బ్యాటరీతో నడిచే వెహికల్స్ (బ్యాటరీ ఛార్జిడ్ వెహికల్స్) అందిస్తున్నామని, ఇది వారికి స్వయం ప్రతిపత్తిని, స్వేచ్ఛను పెంచుతోందన్నారు. దివ్యాంగుల కోసమే కాకుండా... పేద వర్గాలకు కూడా ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, పేద వర్గాలను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం అన్ని రకాలుగా ముందుకెళ్తోందన్నారు. పేద వర్గాల కోసం, దివ్యాంగుల కోసం నిత్యం పనిచేస్తామని, ఎస్సీ, బడుగు బలహీనవర్గాల, మైనార్టీ, బీసీ వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తామని బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, బాబు, కొమ్మరి రాజేష్, కాకొల్లు సాయి హర్ష, కోరాడ రమణ, కంకణాల బాబు, ప్రసాద్, తెల్ల భవాని తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు కలగకుండా చూడాలి : ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అధికారులకు సూచించారు. బుధవారం పామర్రు మండలం, కురుమద్దాలి గ్రామంలో నిర్వహించిన "రైతన్నా! మీకోసం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారులు, కొనుగోలు వ్యవస్థ పట్ల పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ముఖ్యంగా రైస్ మిల్లర్లు – రైతుల మధ్య తేమ శాతం విషయంలో పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ విధమైన అవకతవకలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిగా సుస్థిరంగా, నిష్పక్షపాతంగా కొనసాగాలి అని పేర్కొన్నారు. కస్టోడియన్ ఆఫీసర్‌తో పాటు సంబంధిత అధికారులు మొత్తం కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలి అని సూచించారు. ముందుగా ఆరపెట్టిన ధాన్యం సిద్ధంగా ఉంచిన రైతులకు వెంటనే గోనుసంచులు అందించాలి, అవసరమైతే లారీ సౌకర్యం కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని రైతులకు మినుముల విత్తనాలు VBN-8, VBN-9, VBN-10 రకాలతో పాటు 'పట్టాలు'ను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు వారితోపాటు అధికారులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాపుల పేరుతో జగన్ కుట్ర

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శ



విజయవాడ, చైతన్యరథం): జగన్ రెడ్డి కాపులకు ముఖ్యమంత్రి అంటూ కొత్త కుట్రకు తెరలేపాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. అధికారం కోల్పోయిన జగన్ రెడ్డి వాస్తవాలను కార్యకర్తలకు చెప్పకపోయినా? ఆత్మపరిశీలన చేసుకుంటున్నాడన్నారు. తనకు అధికారం రాకపోవటానికి ఉన్న అనేక కారణాల్లో కాపు సామాజిక వర్గం పూర్తిగా దూరం కావడం అనేది ప్రధానమైన కారణమని భావిస్తున్నాడన్నారు. తిరిగి కాపులు తనకు దగ్గర కావటం జరగదని జగన్ రెడ్డికి తెలుసన్నారు. కనీసం కూటమి నుండి అయినా బయటకు తీస్కొని వస్తే కూటమి నష్టపోతుందని ఆ మేర తనకు లాభం చేకూరుతుందని జగన్ అంచనా వేస్తున్నాడన్నారు. అందుకే తన నమ్మినబంటు ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ ద్వారా కొత్త నాటకానికి తెరతీశాడన్నారు. దళితులు కాపులు ఏకం అయితే రాజ్యాధికారం వస్తుందని అపుడు కాపు ముఖ్యమంత్రి కావచ్చునని, దళితుడు ఉప ముఖ్యమంత్రి కావచ్చునని ఒక రాజకీయ నినాదాన్ని సునీల్ కుమార్ ద్వారా ఫీలర్ వదిలాడన్నారు. పవన్ కళ్యాణ్ కూటమి 15 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని ప్రకటిస్తున్నాడు అంటే తను ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదని అంటున్నాడని అర్థం వచ్చేలాగ మౌత్ పబ్లిసిటీ చేయించాలని తద్వారా కాపుల్లో అసంతృప్తి రేగి కాపులకు ముఖ్యమంత్రి అనే నినాదాన్ని సునీల్ కుమార్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేయాలని అలాగే కూటమిలో కూడా ముఖ్యమంత్రి పదవిపై చిచ్చు పెట్టాలని ద్విముఖ వ్యూహం పన్నుతున్నాడన్నారు. అసంతృప్తి రగిలి కాపులు కూటమి నుండి బయటకు వస్తే తనకు మళ్లీ అధికారం దక్కుతుందని జగన్ భావిస్తున్నాడు, కూటమే తిరిగి అధికారంలోకి వస్తే నారా చంద్రబాబు నాయుడు లేదా నారా లోకేష్ ముఖ్యమంత్రి అవుతారని పవన్ కళ్యాణ్ కు అవకాశం రాదని కాపులు కూటమిలో ముఖ్యమంత్రి కాలేరని కాపులను రెచ్చకొట్టాలనే కుట్రకు పివి సునీల్ కుమార్ ద్వారా పడకరచన చేశాడు, కూటమిలో తెలుగుదేశం పార్టీ పెద్దది, పైగా కోటిమంది సభ్యులు బలం కలిగిన పునాదులు కలిగిన పార్టీ అని గుర్తు చేశారు. కనీసం కూటమిని బలహీన పరిచితే తప్పితే తాను అధికారం లోకి రాలేనని కూటమి ఐక్యత ను కాపులను రెచ్చగొట్టి తన వ్యూహాన్ని అమలు చేయాలని భావిస్తున్నాడన్నారు. పివి సునీల్ కుమార్ గతంలో అనేక సభలు నిర్వహించాడు అందులో దళితులకు రాజ్యాధికారం రావాలని చెప్పేవాడు కానీ కాపులకు సీఎం పదవి అని చెప్పలేదన్నారు. ఇది పీవీ సునీల్ కుమార్ కు వచ్చిన సొంత ఐడియా కాదు అతను ఇటీవల జగన్ రెడ్డిని కలిశాడని వెల్లడించారు. ఆ తర్వాత నే ఈ రాజకీయ ఎత్తుగడకు శ్రీకారం చుట్టాడన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పరిశ్రమ స్థాపన తద్వారా ఉద్యోగ కల్పన చేస్తున్నారన్నారు. ప్రజలు ఆయన పాలన మీద సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి పాలనను వ్యతిరేకించి ఎన్ని ప్రస్ మీట్లు పెట్టి విమర్శించినా? ప్రజలు అతని మాటలు నమ్మే పరిస్థితిలో లేరని జగన్ రెడ్డి కి తెలుసన్నారు. జగన్ ఎన్ని పిలుపులు ఇచ్చినా ప్రజలు స్పందించటం లేదని, కార్యకర్తలు నాయకులు కూడా పట్టించుకోవటం లేదని, ఏదో విధంగా రాజకీయంగానే వ్యూహం పన్నాలని అందుకు కులాల్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాడన్నారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి "కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కార్యకర్తల అభిప్రాయాలు, సమస్యలు, సూచనలను స్వీకరిస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రతి బుధవారం రోజున కార్యకర్తలకు అందుబాటులో ఉండి, పార్టీ బలోపేతం కోసం, వారి సమస్యలు తెలుసుకునేందుకు "కార్యకర్తలతో ముఖాముఖి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం సజావుగా కొనసాగుతుందని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను, సూచనలను తెలియజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి పాల్గొన్నారు.

# రైతాంగ శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

**● రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ**



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో రైతాంగ శ్రేయస్సే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం తమకూటమి ప్రభుత్వం ఇతోదికంగా నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. 90 శాతం రాయితీపై బిందు సేద్యం ద్వారా రూ.1654 కోట్ల రూపాయలు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు 2027 ఖరీఫ్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనడంతో పాటు 24 గంటల్లో రైతులు ఖాతాలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం పక్కన పెట్టిన రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్దరించి రైతులకు ట్రాక్టర్లు, స్ప్రేయర్లు ఇతర వ్యవసాయ ఉపకరణాలను రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కృషి

**●రైతన్నా... మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని**



గురజాల (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవితాలకు కొత్త దిశనిచ్చేందుకు వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు అన్నదాత సుఖీభవ ఇంటింటి ప్రచారంలో భాగంగా నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమమే "రైతన్నా.. మీకోసం" అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం బుధవారం గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందించి వ్యవసాయంలో పంచ సూత్రాల అమలు గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో ప్రకృతి సహజ సిద్ధ పద్ధతులను ఉపయోగించి పెట్టుబడి తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని రైతుల తెలియజేశారు. రైతులకు లబ్ధి చేయాలనే నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని, 24 గంటల్లోనే రైతు బ్యాంకు ఖాతాల్లో నగదును కూడా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

# రైతు విజయాలే కూటమి ప్రభుత్వ విజయాలు

**●రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే చంద్రబాబు లక్ష్యం**
**●బెంగళూరు నుంచి టూరిస్ట్ రాజకీయాలు చేస్తున్న జగన్**
**●తప్పు చేయబట్టే కేసులు ముందు సాగకుండా మోకాలడ్డు**
**●రైతన్నా.. మీకోసం గ్రామసభలో చీఫ్ విప్ జీవీ**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో రైతు విజయాలే కూటమి ప్రభుత్వం విజయాలు, విధానం అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. రైతుల విషయంలో చంద్రబాబు, జగన్ మధ్య తేడా గత ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి జరిగిన అన్యాయం, ఇప్పుడు లభిస్తున్న అండదండలే అందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు రైతుల్ని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని తపిస్తుంటే జగన్ బెంగళూరు నుంచి వచ్చి పోతూ టూరిస్ట్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈపూరు మండలం గోపువారిపాలెంలో నిర్వహించిన రైతన్నా సేవా కార్యక్రమంలో చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వ్యవసాయాన్ని లభసాటిగా మార్చడంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ రైతు బిడ్డ చంద్రబాబు మట్టివాసన తెలిసిన వ్యక్తిగా అన్నదాతల కోసం అనుక్షణం శ్రమిస్తున్నారన్నారు. వారి ఆర్థిక ప్రగతి, సంతోషంగా ఉండేందుకు అన్నివిధాల చర్యలు చేపడుతున్నామన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌పై 90%రాయితీ, ఉద్యాన, కూరగాయల పంటల పందిళ్లకు ఎకరాకు రూ. లక్ష సాయం, సకాలంలో విత్తనాలు, ఎరువులు, లోన్లు, డ్రోన్లు, గిట్టుబాటు ధరలు అన్నీ తమ చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. ధాన్యం కొన్న 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పూర్తి విరుద్ధమైన పరిస్థితులు ఉండే వని రైతులకు డబ్బులు, పథకాలు ఇవ్వకపోగా అక్రమకేసులు పెట్టి వేధించారన్నారు. అవినీతి, అరాచకం, దోపిడీ తప్ప వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయానికి చేసిందేం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి అన్యాయాల్ని ప్రశ్నించిన చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టినా నేడు కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారని, అంతకు ముందే ప్రజాకోర్టులో గెలిచి 94శాతం సీట్లతో సీఎం అయ్యారన్నారు. కానీ జగన్ మాత్రం లక్ష కోట్ల అవినీతి కేసులో కోర్టుకు హాజరు కాకుండా, కేసులు ముందుకు సాగనీయకుండా తప్పించుకు తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయం కొత్తపుంతలు : ప్రత్తిపాటి

**● రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా రైతాంగానికి పలు సూచనలు చేసిన మాజీమంత్రి**



చిలకలూరిపేట (చైతన్యరథం): "ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ అనే ఖ్యాతి చిరకాలం కొనసాగాలన్నా... రాష్ట్ర వ్యవసాయ విధానాలు ప్రపంచ సేద్యానికి ఆదర్శంగా నిలవాలన్నా... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి పుట్టిన పంచసూత్రాలపై ప్రతిరైతు అవగాహన పెంచుకొని, ఆచరణలో పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన బుధవారం రైతుల్ని ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. "గత కొన్ని రోజులుగా వ్యవసాయంలో అనుసరించాల్సిన నూతన విధానాలు, సాగు మెళకువలపై ప్రజాప్రతినిధులు, కూటమిశ్రేణులు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది రైతులకు తెలియచేసి, సాగువిధానంలో వారిని చైతన్యవంతుల్ని చేయడం జరిగింది. రైతన్నా మీకోసం కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల్లోని అంతర్యాన్ని ప్రతి రైతు అర్థం చేసుకోవాలి. మారుతున్న కాలానుగుణంగా.. ప్రజల జీవనశైలి, ఆహారపు అలవాట్లకు తగినట్టుగా రైతాంగం కొత్త పంటల సాగుపై దృష్టి సారించేలా చేయాలన్నదే ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రధానోద్దేశం. ప్రభుత్వం ప్రతిపాదించిన పంచసూత్రాల్ని సాగులో అమలుచేస్తే రాష్ట్ర వ్యవసాయం కొత్తపుంతలు తొక్కడం ఖాయం. తక్కువ నీటితో ఎక్కువ సాగు.. అధిక దిగుబడులు పొందడంపై దృష్టి పెట్టాలి. మార్కెట్లో ఎక్కువగా డిమాండ్ ఉన్న పంటలు, ప్రజలు విరివిగా వినియోగించే పంటల సాగుచేపట్టే దిశగా చేయాల్సిన మరో ఆలోచనే.. డిమాండ్ ఆధారిత వ్యవసాయం. అన్నింటి కంటే ముఖ్యమైన అంశమైన వ్యవసాయంలో సాంకేతికత ప్రతి రైతు విధిగా ఆచరించాల్సిన విధానం. తుపాన్లు, చీడపీడల ప్రభావం నుంచి పంటల్ని కాపాడుకోవాలన్నా.. నేలకు అనువైన పంటల్ని ఎంపిక చేసి, ఎక్కువ దిగుబడులు పొందాలన్నా .. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళవించక తప్పని పరిస్థితి. మూస ధోరణలకు భిన్నంగా రైతులు తప్పనిసరిగా సాగులో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టి, వాటిపై పూర్తి స్థాయిలో పట్టుసాధించాలి. అప్పుడే తక్కువ శ్రమ.. పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందగలరు. శ్రమించి పండించిన పంట ఉత్పత్తుల్ని సొమ్ముచేసుకోవడంలో అతి ముఖ్యమైంది ఫుడ్ ప్రాసెసింగ్ విధానం. తాము పండించే పంట ఉత్పత్తుల్ని తామే పలురకాలుగా ప్రాసెస్ చేసి నిల్వచేసి వినియోగదారులకు అందించడంద్వారా రైతులు మరిన్ని లాభాలు పొందే అవకాశాలు అధికంగా ఉన్నాయి. అందుకు అవసరమైన చేయూత అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో సూచించారు.

# గుంటూరు తూర్పులో జాబ్ మేళాకు విశేష స్పందన



గుంటూరు (చైతన్యరథం): యువత నిత్య విద్యార్థిలా నేర్చుకోవడాన్ని ఆపకూడదని, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో స్థానిక పొన్నూరు రోడ్డు ముస్లిం కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు కలెక్టర్ హాజరయ్యారు. జాబ్ మేళాకు 1287 మంది హాజరు కాగా 33 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. వీరిలో 518 మంది వివిధ కంపెనీల ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఉద్యోగా సాధించిన యువతకు ఎమ్మెల్యే నసీర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు 18 జాబ్ మేళాలు నిర్వహించామని, 3500పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్తుకు మెగా జాబ్ మేళా డోర్ స్టెప్ గా మారుతుందని చెప్పారు. మెగా జాబ్ మేళాలో తమ ఇష్టమైన రంగంలో యువత ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జాబ్ మేళాలలో సుమారు 35 కంపెనీల ప్రతినిధులు 900 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పని చేస్తోందని తెలిపారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరు నెలల క్రితం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 650 మంది ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు.





# తుపాను బాధితుల కష్టాలు కళ్లారా చూశా

**వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి పర్యటన**

సర్వేపల్లి, (చైతన్యరథం): జిల్లాలో కొనసాగుతున్న భారీవర్షాలతో పలు ప్రాంతాలు వరద ముప్పును ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. వెంకటాచలం ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల పక్కనే ఉన్న కాలనీతో పాటు ఇందిరమ్మ కాలనీని ఎమ్మెల్యే పరిశీలించారు. ఇక్కడ వరదనీరు ఇళ్లలోకి చేరడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను పరామర్శించి వారి సమస్యలు ఆరాతీశారు. తరువాత ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనికేపల్లి పంచాయతీలోని గొలగమూడి, కాశీనగరం ఎస్టీ కాలనీ ప్రాంతాల్లోనూ వరదనీరు ఇళ్లలోకి చేరిన పరిస్థితిని ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. భారీ వర్షాల ప్రభావంతో నారేతలు మునిగిపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోందని ప్రజలు వివరించగా, సమస్యను పూర్తిగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన, "తుఫాన్ ప్రభావంతో జిల్లాలో రెండు రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. వెంకటాచలం మండలంలో 23 సెంటీమీటర్ల వరకు భారీ వర్షపాతం నమోదైంది. హైవేపై కూడా నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు కాలనీలు, వ్యవసాయ క్షేత్రాలు ముంపునకు గురయ్యాయి" అన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా పనిచేస్తున్నారని, ఎక్కడ సమస్య తలెత్తితే అక్కడే పరిష్కారం కోసం చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. రైతులు, పేదలు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయాలు అందించేలా చర్యలు తీసుకుంటామని సోమిరెడ్డి హామీ ఇచ్చారు. అంతేకాక, వైసీపీ పాలనపై విమర్శలు చేసిన ఆయన, "వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ వ్యవస్థను దెబ్బతీశారు. పనులు చేయకుండానే బిల్లులు క్లియర్ చేసుకున్నారు. అప్పటి వారి పాపాల వల్లే ఇప్పుడు ఈ సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని సరిదిద్దుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు.



పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యలపై అర్జీదారులనుంచి వినతులు స్వీకరించిన శాసన సభ్యులు అమరనాథ రెడ్డి

# కొండముడుసుపాలెంలో రైతన్నా మీకోసం

**పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, (చైతన్యరథం): పాతతరం వ్యవసాయ విధానాలను పాటిస్తూనే, కొత్త టెక్నాలజీని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందవచ్చని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రైతులకు సూచించారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం వారికోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం రైతు సేవా కేంద్ర వద్ద జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ ఒకటిన్నర ఏడాదిలో కాలంలో రెండుసార్లు అమలు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ప్రతిసారి, రైతు కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని తెలిపారు. రైతుల కోసం ప్రత్యేక పథకాలు, సబ్సిడీ రుణాలు, ఆధునిక యంత్రాలు అందిస్తున్నారని అన్నారు. రైతులు కూడా వ్యవసాయ రంగంలో వస్తున్న కొత్త టెక్నాలజీపై అవగాహన పెంచుకొని పంటలు సాగు చేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరావు గారు సూచించారు. పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడకుండా, ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం రాగులు, సజ్జలు, జొన్నలు లాంటి మిల్లెట్స్ వాడకం బాగా పెరిగింది అన్నారు. పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసే చాలామంది వాటిని వదిలేసి, మిల్లెట్స్ సాగు చేస్తూ నెలకు రెండు మూడు లక్షల సంపాదిస్తున్నారని తెలిపారు. రైతుల కూడా మిల్లెట్స్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిడిఏ సుధాకర్ రాజు, ఏడిఏ చంద్రమౌళి, అగ్రికల్చర్ ఏడి కేవీ శేషారెడ్డి, కందుకూరు మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ రహీం, హార్టికల్చర్ ఏవో జ్యోతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ తుమ్మ కోటేశ్వరమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆలా రంగారావు, పార్టీ నాయకులు పొదపాటి మహేష్ గొంది నర్సింగరావు, మాదాల రవికుమార్, సోమినేని కొండలరావు గ్రామ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులందరికీ రుణాలివ్వాలి

**డీఆర్డీఏ సమావేశంలో గూడూరి ఎరిక్సన్ బాబు**




యర్రగొండపాలెం, (చైతన్యరథం): పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో డీఆర్డీఏ, వెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరిక్సన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు డిపార్ట్మెంట్ పరిధిలో అందించే వడ్డీ లేని రుణాలను అందజేసి వారి అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చూడాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు తెలిసేలా అవగాహనా కార్యక్రమాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ నారాయణ , వెలుగు, డ్వాక్రా అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**

కోవూరు, (చైతన్యరథం): మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో వ్యవసాయంలో పండగ వాతావరణం నెలకొందని ఆమె పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన రైతన్నా.. మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కూటమి ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ విధానాలను రైతులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఉద్యాన పంటలు, ఆక్వా సాగును పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల కోసమే యూరియా కార్డుల విధానాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆమె రైతులకు సూచించారు. డిమాండ్ ఉన్న పంటలను పండించాలని ఆమె రైతులను కోరారు. 'రైతుల సాధక బాధలు ప్రత్యక్షంగా తెలుసుకోవడమే రైతన్నా.. మీకోసం కార్యక్రమ లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. బుచ్చిరెడ్డిపాలెంలో జాతీయ రహదారి విస్తరణకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్‌ను కలిశారని, 8 కోట్లతో రహదారి



విస్తరణ జరగనుందని ఆమె స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇంకా ఎవరికైన అన్నదాత సుఖీభవ అందకుంటే సచివాలయంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం చదువుకున్నవారు వ్యవసాయంలో రాణిస్తున్నారని చెప్పారు. సజ్జ, జొన్న, రాగులు వంటి పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. మత్స్యకారుల సేవలో పథకం కింద వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని 20 వేలు చేశారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది విద్యార్థులున్నా.. అందరికీ పథకం అమలు చేశారన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని గంజాయిరహితంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతిఒక్కరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పోలీసులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేశామని, స్కూళ్లు, కాలేజీల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి నియంత్రణలో పౌరులు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఇందులో మీడియా ప్రతినిధులు కూడా నిత్యం అప్రమత్తంగా ఉండి.. ఎక్కడ ఏం జరుగుతుందో పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రఘునాథ రెడ్డి, అనురాధమ్మ, తహసీల్దారు మురళి, ఎంపీడీఓ నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, ఎమ్మెన్‌ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చెంచుకిషోర్ యాదవ్, పి ఎల్ రావు, మండల టీడీపీ ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, ఇందుకూరుపేట సహకార సంఘం అధ్యక్షులు గండవరపు అమరనాథ్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి రవీంద్ర రెడ్డి, స్థానిక నాయకులు కుదురు రామకృష్ణారెడ్డి, బొల్లినేని రావినాయుడు, బొల్లినేని హరి నాయుడు, మల్లికార్జున నాయుడు లతో పాటు బిజెపి, జనసేన నాయకులు టీడీపీ యూనిట్, క్లస్టర్ బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# తోపూ కాదు.. తురుమూ కాదు.. చేతగాని దద్దమ్మ!

## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత సెటైర్లు



రాప్తాడు, (చైతన్యరథం): తాను తోపును అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోతలు తప్ప.. చేతల్లో అభివృద్ధి ఎక్కడా చూపించలేని దద్దమ్మ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో బుధవారం రోజు ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన విద్యుత్ సబ్ స్టేషన్, 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2.72 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం సీసీ రోడ్లను కూడా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ తోపుదుర్తి గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ లేక గత కొన్ని సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఇక్కడ రెండు చెరువులు నిండాయని కానీ.. పంటలు సాగు చేయాలంటే విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఈ సమస్యలు అధిగమించేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించామన్నారు. గత ప్రభుత్వంలో ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న దద్దమ్మ దీనిని పూర్తి చేయలేకపోయారన్నారు. ఆయనకు ఎక్కడ చూసినా కమీషన్లు కావాలని అందుకే తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రారంభించిన ఏ ఒక్క పనిని ముందుకు సాగనివ్వలేదన్నారు. సొంత గ్రామంలో కనీసం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయించుకోలేని అసమర్థుడు ఆ సైకో అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం ఆగిపోయి.. పూర్తిగా రద్దు చేస్తారన్న క్రమంలో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌తో మాట్లాడి పాత ధరలకే నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. నిర్ణీత కాలంలోనే దీనిని పూర్తి చేసామన్నారు. అయితే ప్రారంభోత్సవం కాస్త ఆలస్యంగా జరిగిందన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల తోపుదుర్తి, వేపచెర్ల, పాలచెర్ల గ్రామాలలోని సుమారు 2వేల మంది ప్రజలకు రైతులకు ఉపయోగం ఉంటుందన్నారు. తోపుదుర్తి గ్రామంలో 24 గంటల ఫీడర్, తోపుదుర్తి వ్యవసాయ ఫీడర్, వేపచెర్ల ఫీడర్, పిండికుంట ఫీడర్లకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఎన్నికల ముందు మాత్రమే తాను రాజకీయాల గురించి మాట్లాడుతానని ఇప్పుడు ఓట్లు వేసిన వేకపోయినా అందరూ నా వారేనన్నారు. గతంలో ఇక్కడున్న తోపు ఏదో చేస్తారన్న ఉద్దేశంతో గెలిపిస్తే కనీసం సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయించలేని వాడిగా మిగిలిపోయారన్నారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో 80 కోట్ల రూపాయలు దోపిడీ చేశారన్నారు. సొంత గ్రామానికి రోడ్డు వేసుకోలేక అనంతపురం తగరకుంట రోడ్డులో వెళ్లే చాలామంది ఐదేళ్లపాటు నరకం చూసారన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డును పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల విద్యుత్ లైన్లు మార్చే సమయంలో లైన్మెన్లు కూడా ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ఇకనుంచి ఇలాంటి వాటి విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్లు మంజూరులో కూడా గతంలో పార్టీని చూశారని, ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడ ఉండకూడదన్నారు. గ్రామంలో నూతనంగా మారెమ్మ ఆలయం నిర్మాణంతో పాటు పలు పనుల గురించి విజ్ఞప్తి చేశారని ఖచ్చితంగా వీటన్నిటిని త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు.

# గ్రామాల్లో అభివృద్ధి సాధనే ప్రభుత్వ లక్ష్యం

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గ్రామాల్లో మౌళిక సదుపాయలు అయిన సీసీ రోడ్లు, తాగునీరు, వీధి బల్బులు, పారిశుధ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. బుధవారం శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ అనురాధ ధనుంజయ టీడీపీ సీనియర్ నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారని, అందులో భాగంగానే ప్రతి గ్రామంలోను సీసీ రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిలో మరింత వెనుకబడిపోయాయని, కనీసం గ్రామాలకు రహదారులు కూడా నిర్మించకుండా వదిలేశారని నేడు వాటిని కూడా మంజూరు చేయించి రోడ్లు వేయిస్తామని అన్నారు.



# సమస్యలు సత్వరం పరిష్కరించాలి

## అధికారులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశం

మైదుకూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరై ప్రజల నుంచి పలు సమస్యల పై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో వీధిలైట్లు, శానిటేషన్, నీటి సమస్య, రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా ఇండ్ల కొరకు, తదితర అంశాలపై పలువురు అర్జీల రూపంలో విన్నవించారన్నారు. ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు పరిశీలించి, పరిష్కరించ గల అర్జీల పై నిర్లక్ష్యం చేయకుండా, శ్రద్ధ వహించాలని సంబంధించిన శాఖ అధికారులకు సూచించామన్నారు. విద్యుత్ వీధి దీపాలు, పారిశుద్ధ్యము, నీటి వసతి, తదితర సమస్యల పై అనునిత్యం పర్యవేక్షణ లోపం రానీయకుండా పరిష్కారం చేయుటకు కృషి చేయాలని సూచించానన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను బాధ్యతతో స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. రైతుల భూ సమస్యలపై వచ్చిన అర్జీల పట్ల ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా, రైతులకు ఇబ్బందులు లేకుండా వీఆర్ఏ, వీఆర్వో స్థాయి నుంచి తహసిల్దార్ వరకు అందరూ వేగవంతంగా పరిష్కరించే జవాబుదారితనంగా ఉండాలని సూచించామన్నారు.

# వైసీపీ పాలనలో వ్యవసాయం సర్వనాశనం



పెనుకొండ, (చైతన్యరథం): రైతులు బాగుకోరే ప్రభుత్వం తమదని, లాభసాటి వ్యవసాయం కోసం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాత మేలు కోరే వ్యక్తి సీఎం చంద్రబాబు అని, రైతుల పేరుతో పార్టీ పెట్టుకుని వారిని అన్నివిధాలా వేధించిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. మండలంలోని రాంపురం గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా బుధవారం నిర్వహించిన వర్క్ షాపులో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభసాటి మార్చలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తూ పెట్టుబడులు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, రైతుల పేరుతో పార్టీ పెట్టుకున్న జగన్, అన్నదాతలను అన్ని విధాలా వేధించారని ఆరోపించారు. అయిదేళ్ల అసమర్థ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ను నాశనం చేశారన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి, రైతులపై ఆర్థిక భారం మోపాలని చూశాడన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి రమణ, కూటమి నాయకులు పులివెందుల పార్థసారథి రెడ్డి, యాదవ్, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవయ్య, శ్రీనివాసులు, నారాయణ స్వామి, సూర్యనారాయణ కన్వీనర్ ప్రసాద్ గోవిందా రెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటి కావాలన్నదే లక్ష్యం : ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి

నల్లమాడ, (చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్‌తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని




కొనియాడారు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అధిగమించడానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో రైతున్నా మీ కోసం కార్యక్రమం ద్వారా పంచ సూత్రాల కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఇందులో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వాటిపై దృష్టి సాధించి రైతు ను రాజు చేయాలనే సంకల్పంతో పాలన సాగుతోందన్నారు.

# ఆ నిర్ణయం.. ఆరావళి స్వరూపానికి మరణమృదంగమే

## కేంద్ర ప్రభుత్వంపై విరుచుకు పడిన సోనియా గాంధీ



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆరావళి పర్వతాల భౌగోళిక స్వరూపాన్ని మార్చేలా తీసుకుంటున్న చర్యలు డెత్ వారెంటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చంటూ ఆరావళి పర్వతాల విషయంలో కేంద్ర పర్యాటక శాఖ కొత్త మార్పులు తీసుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే సోనియాగాంధీ ఓ జాతీయమీడియా సంస్థకు రాసిన కథనంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆ కథనంలోని కొన్ని లైన్లను కాంగ్రెస్ షేర్ చేసింది. గుజరాత్, రాజస్థాన్, హరియాణాల్లో విస్తరించి ఉన్న ఈ పర్వతాలది దేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంలో కీలక పాత్ర, అక్రమ మైనింగ్ వల్ల ఇప్పటికే వాటి సహజ సంపద తరిగిపోతుండగా మోదీ ప్రభుత్వం వాటికి డెత్ వారెంట్ ఇచ్చింది. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులో ఉన్న కొండల్లో మైనింగ్ కు అనుమతించింది. ఇది మైనర్లు. మాఫియాకు బహిరంగ ఆహ్వానం. ప్రభుత్వ విధానాల్లో పర్యావరణంపై నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం. ఇది వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని (1972) ఉల్లంఘించడమే అవుతుంది. వెంటనే ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని సోనియా డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన మార్పులను అంగీకరించిన సుప్రీంకోర్టు. అక్రమ మైనింగును నిరోధించేందుకు తీసుకోవలసిన చర్యలపై చేసిన సిఫారసుల్ని పరిశీలించేందుకు ఓకే చెప్పింది. సుస్థిర మైనింగ్ కోసం నిర్వహణ ప్లాన్ ను సిద్ధం చేయాలని పర్యావరణ మంత్రిత్వశాఖను సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ ప్లాన్ ఖరారయ్యే వరకు మైనింగ్ కోసం కొత్తగా లీజులు ఇవ్వకూడదని ఆదేశాల్లో పేర్కొంది. కాగా.. ప్రపంచంలోనే పురాతనమైన పర్వతశ్రేణుల్లో ఆరావళి ఒకటి, వాటిలో మితిమీరిన మానవ కార్యకలాపాలు, వనరుల దోపిడీ కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. దానివల్ల పలు రాష్ట్రాలతో పాటు రాజధాని ఢిల్లీ ప్రాంతం సైతం భవిష్యత్తులో తీవ్ర వాతావరణ దుష్పరిణామాలతో తల్లడిల్లే ప్రమాదం పొంచి ఉందని ఎప్పటినుంచో ఆందోళనలు వినిపిస్తున్నాయి.



# విపక్షాల ఉచ్చులో పడొద్దు

## పశ్చిమ బెంగాల్ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ హితబోధ

పశ్చిమబెంగాల్లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ, సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా, విపక్షాల ట్రాప్ చిక్కవద్దని బెంగాల్ బాజపా ఎంపీలకు హితబోధ చేశారు. ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్‌ఐఆర్‌ను పక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది. ఎస్‌ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్‌గా మారిందని, ఢిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. "మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని బెంగాల్ రాజకీయంగా దెబ్బకొట్టాలని చూస్తే... దేశవ్యాప్తంగా మీ పార్టీ పునాదులను కదిలిస్తా గాయపడిన పులి మరింత ప్రమాదకరమైనది" అని భాజపాపై ధ్వజమెత్తారు. బెంగాల్లో ఎస్‌ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటర్ల జాబితా బయటకు వచ్చిన తర్వాత.. ఈసీ, భాజపా సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ఈ ఎస్బఆర్ను ఈ ప్రక్రియను రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే సహకరిస్తామని చెప్పారు.

# సంచార్ సాథీ యాప్ దిగుమతి తప్పనిసరి కాదు

## ఉత్తర్వులు ఉపసంహరించుకున్న కేంద్రం



కొత్తగా వచ్చే సెల్ఫోన్లలో సంచార్ సాదీ యాప్‌ను ముందుగానే ఇన్స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు టెలికాం విభాగం బుధవారం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే సెల్ఫోన్లలో సంచార్ సాదీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్చని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగింది. తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో అభిప్రాయపడింది. "సంచార్ సాథ్ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు. తప్పనిసరి చేయడం వెనక ఉద్దేశం కూడా ఇదే. తద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి. అనుకున్నాం. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్లో రిజిస్టర్ చేసుకున్నారు. ఇది దాదాపు పదింతల పెరుగుదల సంచార్ సాధీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్స్టాలేషన్ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించింది" అని టెలికాం విభాగం తమ ప్రకటనలో పేర్కొంది.

# వలసలపై ఆంక్షలు ఆ దేశాలకే నష్టం



## విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ హెచ్చరిక

అమెరికా, ఐరోపా దేశాల్లో వలసల ఆంక్షలపై విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే.. వాటి సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందన్నారు. చివరకు ఆ దేశాలే నష్టపోతాయని హెచ్చరించారు. ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ మేరకు మాట్లాడారు. చాలా సందర్భాల్లో వాళ్ళే ఈ సమస్యను సృష్టించారని, అందువల్ల స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. "నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఈ సంక్షోభానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే, అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమేనన్నారు. గత రెండు దశాబ్దాల్లో ఉద్దేశపూర్వకంగా, అన్ని తెలిసే తమ వ్యాపారాలను విదేశాలకు విస్తరించాయి. ఇది వారి వ్యూహం. కాబట్టి.. ఈ సమస్యలకు స్వయంగా పరిష్కార మార్గాలు కనుగొనాలన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలనేవి ఇరుపక్షాలకు ప్రయోజనమని పాశ్చాత్య దేశాలు గుర్తించాలి. ఒకవేళ పెద్దఎత్తున ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి. ప్రపంచం అధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ.. నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుంది. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదు" అని జైశంకర్ పేర్కొన్నారు. ఈ ఒత్తిళ్లను సమతుల్యం చేసుకునేందుకు పాశ్చాత్య దేశాలు చివరకు మార్గాన్ని కనుగొంటాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఆ 32 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలూ పదిలం

## పశ్చిమ బెంగాల్ హైకోర్టు తీర్పు, మమత పార్టీకి ఉపశమనం

పశ్చిమ బెంగాల్‌లో ఉపాధ్యాయ నియామక కుంభకోణం కేసులో కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసుతో ముడిపడి ఉన్న 32 వేల ప్రైమరీ టీచర్ల నియామకాలు రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. తొమ్మిదేళ్లుగా సర్వీసులో ఉన్న వారిని ఇప్పుడు తొలగిస్తే.. వారి కుటుంబాలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సింగిల్ బెంచ్ రద్దు చేసిన ఆ 32వేలమంది ప్రైమరీ టీచర్ల నియామకాలు చెల్లుతాయని పేర్కొంది. 32వేల ప్రైమరీ టీచర్ల నియామకాల విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు బెంగాల్ విద్యా మంత్రి బ్రత్య బసు పేర్కొన్నారు. 32వేల మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలు పూర్తిగా సురక్షితంగా ఉన్నాయని పేర్కొంటూ.. టీచర్లకు, ప్రాథమిక విద్యా మండలికి శుభాకాంక్షలు తెలిపారు. 2014 ఉపాధ్యాయ అర్హత పరీక్ష తర్వాత నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ గంగోపాధ్యాయ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ 2023లో 32 వేల మంది ఉపాధ్యాయుల నియామకాలను రద్దు చేసింది. ఆ స్థానాలకు మూడు నెలల్లోపు కొత్త నియామక ప్రక్రియను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆనంతరం కేసును విచారించిన జస్టిస్ సుబ్రతా, జస్టిస్ సుప్రతిమ్ భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఉత్తర్వుపై స్టే విధించింది. కొత్త నియామక ప్రక్రియను పూర్తి చేయడానికి రాష్ట్రానికి ఆరు నెలల అనుమతి ఇచ్చింది. ఈ స్టేకు వ్యతిరేకంగా రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో కేసు తుది విచారణ కోసం హైకోర్టుకు తిరిగి పంపింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆ టీచర్ల నియామకాలు చెల్లుతాయని తీర్పునిచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు వెలువడిన ఈ తీర్పు విద్యా రంగంలో అవినీతి కుంభకోణాలపై విమర్శలను ఎదుర్కొన్న అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు కొంతమేరకు ఉపశమనం కలిగించింది.

# మోదీతో భేటీలో దిగుమతుల పెంపుపై చర్చిస్తా

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- పాశ్చాత్య దేశాల వైఖరిపై ధ్వజం
-యూరోపియన్లకు శాంతియుత అజెండా లేదని ఆగ్రహం

మాస్కో: భారత పర్యటనలో తాను ప్రధాని మోదీ తో.. ఇండియా నుంచి దిగుమతులను పెంచడంపై చర్చిస్తానని పుతిన్ తెలిపారు. గడిచిన మూడేళ్లలో భారత్, చైనా దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం గణనీయంగా పెరిగిందని ఆయన వెల్లడించారు. ఆ రెండు దేశాలతో పాటు.. తమ కీలక భాగస్వాములం దరితో ఆర్థిక బంధం బలోపేతం చేసుకోవాలని మాస్కో భావిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. అదే సమయంలో.. పాశ్యాత్య దేశాల ప్రభుత్వాలపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా.. యూరప్ దేశాలు దౌత్యనీతిని పూర్తిగా వదిలిపెట్టేశాయని ఆయన దుయ్యబట్టారు."యూరప్ యుద్ధం చేయాలనుకుంటే అందుకు మేం సిద్ధం. యూరోపియ న్లకు శాంతియుత ఎజెండా లేదు. వారు యుద్ధం వైపే ఉన్నారు" అని పుతిన్ మండిపడ్డారు. తమ ఏకఛత్రాధి పత్యాన్ని ఉపయోగించి ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకొ స్తున్న కొన్ని దేశాల వల్ల ప్రపంచం అశాంతిని ఎదుర్కొంటోందని మండిపడ్డారు పుతిన్.

### భారత్-రష్యా ఒప్పందానికి ఆమోదం

భారత్-రష్యా మధ్య సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు రష్యా పార్లమెంటు 'రెసిప్రాకల్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ లాజిస్టిక్ సపోర్ట్' ఒప్పందాన్ని ఆమోదించింది. ఫిబ్రవరి 18, 2025న రెండు దేశాల మధ్య ఈ ఒప్పందం మీద సంతకాలు జరిగాయి. సైన్యం, యుద్ధనౌకలు, విమానాల మధ్య లాజిస్టిక్ సపోర్ట్‌ను ఈ ఒప్పందం సులభతరం చేస్తుంది. ఇది యునైటెడ్ స్టేట్స్, ఫ్రాన్స్ వంటి దేశాలతో భారత్ ఇప్పటికే కలిగి ఉన్న ఒప్పందాల లాంటిదే. ఈ ఒప్పందం ప్రకారం, రెండు దేశాల సైనిక దళాలు ఉపయోగించుకునే విమానాలు, ఓడలు, రక్షణ దళాలు మొదలైనవి మ్యూచు వల్ లాజిస్టిక్ సపోర్ట్‌తో పనిచేస్తాయి. ఊహించని విపత్తులు, మానవతా సహాయం, డిజాస్టర్ రిలీఫ్, జాయింట్ ఎక్సర్‌సైజ్‌లు, శిక్షణ కార్యక్రమాలకు ఈ ఒప్పందం మద్దతునిస్తుంది. అంతేకాకుండా రెండు దేశాలు ఒకరి వాయు మార్గా ల్ని మరొకరు,



ఓడరేవులను ఉపయోగించుకోవచ్చు. ఈ ఒప్పందం రష్యా, భారత్ మధ్య సైనిక సహకారాన్ని బలపరుస్తుందని, మ్యూచువల్ లాజిస్టిక్‌ను సులభతరం చేస్తుందని రష్యా క్యాబినెట్ మంత్రులు తెలిపారు. ఈ ఆమోదం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4-5 తేదీల్లో భారత పర్యటనకు వస్తున్న తరుణంలో జరిగింది. భారత్-రష్యా మధ్య దశాబ్దాలుగా ఎంతో పటిష్టంగా ఉన్న సైనిక సంబంధాలు ఈ ఒప్పందంతో మరింత బలపడతాయి. ఇది రెండు దేశాల సైనిక కార్యకలాపాల్లో సహకారాన్ని పెంచుతూ, భవిష్యత్ జాయింట్ ఆపరేషన్లకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు. ఈ చర్చలు ఫలప్రదం కావాలని రెండు దేశాలు కోరుకుంటున్నాయి.

## భారతీయుడికి రెండేళ్ల జైలుశిక్ష

అమెరికాలో భారత సంతతికి చెందిన వ్యక్తి రూ.10 కోట్లకు పైగా హెల్త్ కేర్ కుంభకోణానికి పాల్పడ్డాడు. ఒక డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా జరిగిన ఈ మోసానికి గాను కోర్టు నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ మేరకు యూఎస్ అటార్నీ చార్లెస్ నైల్ ఫ్లోయిడ్ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా అటార్నీ మాట్లాడుతూ.. ఈ మెడికేర్ నిధులు ముఖ్యమైన వైద్య సంరక్షణ కోసం వినియోగించాల్సి ఉండగా, వాటిని పక్కదారి పట్టిస్తున్నారన్నారు. దీని వల్ల ప్రభుత్వంతో పాటు పన్ను చెల్లించేవారికి ఎక్కువ నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. మహ్మద్ ఆసిఫ్ (35)ఈ ఏడాది ఏప్రిల్లో చికాగో ఓహేర్ ఎయిర్పోర్టులో విమానం ఎక్కుతుండగా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడు వాషింగ్టన్లో ఓ డయాగ్నస్టిక్ టెస్టింగ్ లాబొరేటరీ ద్వారా ఈ మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. వృద్ధులు, పేదలకు చికిత్స అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన మెడికేర్ వ్యవస్థను అతడు పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది.


## భారత్, రష్యా చర్చల ఎజెండాలో
## ఎస్ 400, ఎస్‌యూ 57 డీల్స్!

- క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పెస్కోవ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మాస్కో: రష్యా అధ్యక్షుడు పుతిన్ గురు, శుక్రవారాల్లో భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో..ఇరుదేశాల మధ్యజరిగే ద్వైపాక్షికచర్చల ఎజెండాలో ఎస్-400, ఎస్‌యు-57స్టెల్త్ యుద్ధవిమానాల డీల్స్ తప్పకుండా ఉంటాయని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మిత్రీ పెస్కోవ్ స్పష్టంచేశారు. అయితే, ఈ అంశంలో న్యాయమైన పోటీ జరగట్లేదనే అర్థం వచ్చేలా ఆయన నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. "ఎస్‌యు-57 యుద్ధవిమానం ప్రపంచంలోనే అత్యుత్తమమైనది. ఇది అతిశయోక్తి కాదు. పుతిన్ భారత పర్యటనలో ఈ అంశం కూడా ఎజెండాలో ఉంటుంది. ఈరంగంలో మాకు పోటీదారులు చాలామంది ఉన్నారు కాబట్టి వివరాలపై చర్చ వద్దు. న్యాయమైన పోటీ అంటూ జరిగితే మాతో ఎవరూ పోటీ పడలేరు" అని ఆయన వ్యాఖానించారు. భారత్-రష్యా సంబంధాలపై అమెరికా ప్రభావం ఉండకూడదన్న అర్థం వచ్చే లా.. "ద్వైపాక్షిక సంబంధాలపై బయటి ఒత్తిళ్లజోక్యం ఉండకూడద"ని కూడా వ్యాఖ్యానించారు. "మనం మన బంధం భద్రంగా ఉండేలా చూసుకోవాలి. పరస్పర ప్రయోజనాలను చేకూర్చే మన వాణిజ్యబంధాన్ని కూడా సురక్షితంగా ఉంచుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పంద చర్చలు తుది దశలో ఉన్నందున..ఆ డీల్ కుదిరాకే రష్యాతో ఎస్‌యు-57 ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. పుతిన్ పర్యటన సందర్భంగా ఎస్‌యు-57కు సంబంధించి చర్చ జరగొచ్చుగానీ.. ఒప్పందం ఉండక పోవచ్చని, పెస్కోవ్ వ్యాఖ్యలు దీన్నే సూచిస్తున్నాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఆఫ్ఘన్‌లో బహిరంగ మరణశిక్ష






- 13 మందిని హత్య చేసిన నిందితుడిని 13 ఏళ్ల కుమారుడితో కాల్చి చంపించిన పోలీసులు
- 80 వేల మంది ప్రజల ముందు అమలు చేసిన ప్రభుత్వం

తాలిబాన్ పాలిత అఫ్ఘనిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్(తలా ఖాన్)ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. ఈ శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' (ప్రతీకార శిక్ష) జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని (9 మంది పిల్లలు, ముగ్గురు మహిళలు) తుపాకీతో కాల్చి చంపాడు. ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు బాలుడిని (అబ్దుల్ రహ్మాన్ కుమారుడు, బతికున్న ఏకైక వ్యక్తి) మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం ఖిడ్డు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్దరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ముస్తఘఫిర్ గోర్బాజ్ ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

## ఇమ్రాన్‌ఖాన్ బతికే ఉన్నారు.. వదంతులకు తెర

- సోదరి ఉజ్మా ఖానుమ్ ప్రకటన

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ చీఫ్ ఇమ్రాన్ ఖాన్ జైలులోనే మృతి చెందినట్టు వచ్చిన వదంతులు ఉత్తవే అని తేలాయి. ఆయన సురక్షితంగానే ఉన్నట్టు ఇమ్రాన్ సోదరి ఉజ్మా ఖానుమ్ ప్రకటించారు. అడియాలా జైలులో ఆయనను చూసేందుకు జైలు అధికారులు ఖానుమ్‌ను మంగళవారం అనుమతించారు. తన సోదరుడిని కలుసుకున్న అనంతరం ఇమ్రాన్ సజీవంగా, ఫిట్‌నెట్‌తో ఉన్నారని ఆమె వెల్లడించారు. అయితే మానసికంగా వేధిస్తుండటం, ఎవరితోనూ మాట్లాడేందుకు అనుతిం చకపోవడంపై ఆయన చాలా కోపంగా ఉన్నారని చెప్పారు. జైలులోనే ఇమ్రాన్‌ను చంపేందుకు ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్‌తో ఐఎస్ఐ కుట్ర పన్నిందంటూ బలూచిస్థాన్ విదేశాంగ శాఖ ఆరోపించడంపై ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.



# నిందితుడిని పట్టిస్తే 50 వేల డాలర్ల రివార్డ్

- జంట హత్యల కేసులో అమెరికా ఎఫ్‌బీఐ నిర్ణయం

అమెరికాలో ఎనిమిదేళ్ల క్రితం కుమారుడితో సహా దారుణ హత్యకు గురైన శశికళా నర్రా మర్డర్ కేసు నిందితుడిపై రివార్డ్ ప్రకటిస్తూ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును ఛేదించే క్రమంలో గత నెలలో నజీర్ హమీద్‌ను నిందితునిగా తేల్చిన దర్యాప్తు బృందం.. ప్రస్తుతం అతను పరారీలో ఉండటంతో అతడి ఆచూకీ తెలిపిన వారికి యాభై వేల అమెరికన్ డాలర్ల ప్రోత్సాహకం ఇస్తామని పేర్కొంది. అమెరికా న్యూజెర్సీలోని మాపుల్‌షేడ్‌లో 2017 మార్చి 23న.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 40ఏళ్ల శశికళా నర్రా, ఆమె ఏడేళ్ల కుమారుడు అనీశ్ సాయిలు ఇంట్లో దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసులో తొలుత భర్త హనుమంతరావు నర్రాపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు.. ఆ తర్వాత గత నవంబరులో ల్యాప్‌టాప్ ఆధారంగా అసలు నిందితుడిగా నజీర్ హమీద్‌ను తేల్చారు. అయితే.. అతను హత్య జరిగిన ఆరు నెలలకే భారత్‌కు తరలిపోయి.. ప్రస్తుతం అక్కడే తలదాచుకుంటున్నట్టు అమెరికా అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే హమీద్‌పై అరెస్ట్ వారెంట్ జారీచేసినట్టు ఎఫ్‌బీఐ తెలిపింది. దీంతో పాటు అతడిని మోస్ట్ వాం టెడ్ నిందితుల జాబితాలో చేర్చి, ఆచూకీ తెలిపిన వారికి 50 వేల డాలర్లు ఇస్తామని వెల్లడించింది. అయితే.. ఈ హత్యకు సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి కచ్చితమైన కారణాలూ తెలియరాలేదని దర్యాప్తు బృందం తెలిపింది. ఇంకా దర్యాప్తు కొనసాగు తుండటంతో మృతురాలి భర్త హనుమంతరావు కార్యకలాపాలపై నిఘా ఉంచినట్లు బర్లింగ్టన్ కౌంటీ ప్రాసిక్యూటర్ కార్యాలయ అధికారులు స్పష్టం చేశారు. ఇండియాలో తలదాచుకుంటున్న హమీద్‌ను అమెరికాకు రప్పించేందుకు అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రాకు.. న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ ఇటీవల ఓ లేఖ కూడా రాశారు. భారత్‌తో ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా హమీద్ అప్పగింతకు సంబంధించి భారత విదేశాంగ శాఖ సాయం కావాలని అందులో కోరారు.



# 358 కొట్టినా సరిపోలేదు!




- భారీ లక్ష్యాన్ని ఛేదించిన సౌతాఫ్రికా
- మార్‌క్రమ్ సెంచరీ, బ్రిట్జ్‌కే, బ్రెవిస్, బాష్ మెరుపులు
- రెండో వన్డేలో భారత్ పరాజయం
- కోహ్లి, రుతురాజ్ సెంచరీలు వృథా
- 1-1తో సిరీస్ సమం, విశాఖ మ్యాచ్ నిర్ణయాత్మకం





359 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా విజయవంతంగా ఛేదించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్ వేదికగా భారత్‌తో బుధవారం జరిగిన రెండో వన్డేలో 4 వికెట్ల తేడాతో గెలిచిన సౌతాఫ్రికా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1 తో సమం చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్ ఈ నెల 6న విశాఖపట్నంలో జరగనుంది. ఇంతకు ముందు రాంచీలో జరిగిన మొదటి వన్డేలో టీమిండియా గెలుపొందిన విషయం తెలిసిందే.

కింగ్ కోహ్లి విజృంభణకు తోడు రుతురాజ్ గైక్వాడ్ చెలరేగి ఆడి 358 పరుగుల భారీ స్కోరు అందించినా బౌలర్ల వైఫల్యంతో భారత్ మ్యాచ్‌ను కాపాడుకోలేకపోయింది. సౌతాఫ్రికా జట్టు 49.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 259 పరుగులు చేసింది. సౌతాఫ్రికా ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ (110: 98 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్ లు) శతకం బాదాడు. మాథ్యూ బ్రిట్జ్‌కే (68: 64 బంతుల్లో 5 ఫోర్లు), డెవాల్డ్ బ్రెవిస్ (54: 34 బంతుల్లో 1 ఫోర్, 5 సిక్స్ లు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. టెంబా బావుమా (46: 48 బంతుల్లో) రాణించాడు. టోని డి జోర్జి (17: రిటైర్డ్ హర్ట్), కార్బిన్ బాష్ (26 నాటౌట్), కేశవ్ మహరాజ్ (10 నాటౌట్) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ 2, ప్రసిద్ధ కృష్ణ 2, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (22), రోహిత్ శర్మ (14) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా.. రుతురాజ్ గైక్వాడ్ (105: 83 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సులు), విరాట్ కోహ్లి (102: 93 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులు) శతకాలతో చెలరేగి జట్టుకు భారీ స్కోరు అందించారు. గైక్వాడ్‌కు వన్డేల్లో ఇది తొలి శతకం కావడం విశేషం. అర్ధ శతకం తర్వాత రుతురాజ్ దూకుడు పెంచాడు. కేశవ్ మహరాజ్ వేసిన 28 ఓవర్లో రుతురాజ్ రెండు ఫోర్లు, ఓ సిక్స్ బాదేశాడు. తర్వాత బాష్ బౌలింగ్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి సెంచరీకి చేరువయ్యాడు. కాసేపటికే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే శతకం సాధించిన వెంటనే రుతురాజ్ అవుటైపోయాడు. 90 బంతుల్లో శతకం చేసిన కోహ్లి.. కూడా కొద్దిసేపటికే వెనుదిరిగాడు. విరాట్, రుతురాజ్ మూడో వికెట్‌కు 195పరుగుల భాగస్వామ్యం(156 బంతుల్లో) నెలకొల్పా రు. తర్వాత వచ్చిన వాషింగ్టన్ సుందర్ (1) రనౌట్ కాగా.. కేఎల్ రాహుల్ దూకుడుగా ఆడి 33 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్నాడు. రాహుల్ (66 నాటౌట్: 43 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు) చివర్లో మెరుపులు మెరిపించాడు. రవీంద్ర జడేజా (24నాటౌట్) పరుగులు చేశాడు.

సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 2, నంద్రీ బర్గర్, లుంగి ఎంగిడి ఒక్కో వికెట్ పడగొట్టారు.

### కోహ్లి వరల్డ్ రికార్డ్

సౌతాఫ్రికాతో రాంచి వేదికగా తొలి వన్డేలో కోహ్లి శతక్కొట్టిన విషయం తెలిసిందే. కేవలం 120 బంతుల్లోనే 135 పరుగులతో సత్తా చాటి.. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ జోరు కొనసాగిస్తూ రెండో వన్డేలోనూ కోహ్లి దంచికొట్టాడు. ఆరంభంలోనే రోహిత్ శర్మ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కోహ్లి జట్టు బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 195 పరుగుల రికార్డు భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో విరాట్ కోహ్లి ఓ వరల్డ్ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వన్డేల్లో అత్యధిక సార్లు 150కు పైగా పరుగుల భాగస్వామ్యంలో పాలుపంచుకున్న ఆటగాడిగా కోహ్లి రికార్డులెక్కాడు. కోహ్లి ఇప్పటివరకు 32 సార్లు 150కు పైగా పరుగుల భాగస్వామ్యాన్ని మరొక ఆటగాడితో కలిసి నెలకొల్పాడు. ఇంతకుముందు ఈ రికార్డు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (31) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌లో సచిన్ వరల్డ్ రికార్డును కోహ్లి బ్రేక్ చేశాడు.

### మరో రికార్డ్

రెండో వన్డేలో 47 బంతుల్లోనే కోహ్లి అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా వన్డేల్లో వరుసగా మూడోసారి యాభై పరుగుల మార్కును దాటేశాడు. ఈ క్రమంలోనే కోహ్లి సరికొత్త చరిత్ర లిఖించాడు. యాభై ఓవర్ల ఫార్మాట్లో అత్యధికంగా 13 వేర్వేరు సందర్భాల్లో వరుసగా మూడు లేదంటే అంతకంటే ఎక్కువసార్లు 50 ప్లస్ స్కోర్లు సాధించిన ఏకైక ఆటగాడిగా కోహ్లి ప్రపంచ రికార్డు సాధించాడు. అతడి నిలకడైన ఆటకు ఇదే నిదర్శనం. గతంలో భారత దిగ్గజ బ్యాటర్లు రోహిత్ శర్మ 11 సందర్భాల్లో ఈ ఫీట్ నమోదు చేయగా.. సచిన్ టెండూల్కర్ పది సందర్భాల్లో ఈ ఘనత సాధించాడు.

## టీ20 వరల్డ్ కప్‌నకు

# టీమిండియా జెర్సీ ఆవిష్కరణ

టీ20 వరల్డ్ కప్-2026 కోసం టీమిండియా జెర్సీని భారత క్రికెట్ నియంత్రణ మండలి విడుదల చేసింది. రాయపూర్ వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డే సందర్భంగా ఈ కొత్త జెర్సీని బీసీసీఐ ఆవిష్కరించింది. షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా హాజరయ్యారు. వీరితో పాటు టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, తిలక్ వర్మ కూడా పాల్గొన్నారు. వీరిద్దరూ భారత కొత్త జెర్సీ కిట్లతో ఫొటోలకు పోజులిచ్చారు. అదేవిధంగా భారత్, శ్రీలంక వేదికలుగా జరిగే ఈ మెగా ఈవెంట్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా రోహిత్ శర్మ ఎంపికయ్యాడు.



అనంతరం రోహిత్ మాట్లాడుతూ.. భారత జట్టుకు తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నాడు. ఈ జెర్సీలో భారత జెండాలోని మొత్తం మూడు రంగులు ఉన్నాయి. ఎక్కువగా ముదురు నీలం రంగు ఉండగా.. ఇరు వైపులా ఆరెంజ్ రంగు ఉంది. కాలర్ దగ్గర లో తెలుపు రంగు ఉంది జెర్సీ మధ్యలో స్పాన్సర్ అపోలో టైర్స్, ఇండియా అని పేరు రాసి ఉంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

### గ్రూపు-ఏలో భారత్

ఇక ఈ పొట్టి ప్రపంచకప్ వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీ గ్రూపు-ఏలో భారత్ ఉంది. ఈ గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, అమెరికా ఉన్నాయి. టీమిండియా తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబయిలోని వాంఖడే స్టేడియంలో తలపడనుంది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా పాకిస్తాన్-భారత్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

## సౌతాఫ్రికాతో టీ 20 సిరీస్‌కు టీమిండియా జట్టు ఇదే

**- హార్దిక్ పునరాగమనం, రింకు సింగ్‌పై వేటు**

భారత్, సౌతాఫ్రికా మధ్య డిసెంబరు 9 నుంచి ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కోసం భారత సెలక్టర్లు బుధవారం జట్టును ప్రకటించారు. ఈ సిరీస్ లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య పునరాగమనం చేయనున్నాడు. రింకు సింగ్‌పై వేటుపడింది. సఫారీలతో టెస్టు సిరీస్‌లో మెడ నొప్పితో మైదానాన్ని వీడిన శుభ్‌మన్ గిల్‌ను టీ20 సిరీస్‌కు ఎంపిక చేశారు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫిట్‌నెస్ క్లియరెన్స్ ఇస్తే గిల్ మ్యాచ్‌లు ఆడతాడు.

భారత జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, సంజు శాంసన్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

**ఐదు టీ20ల సిరీస్ షెడ్యూల్**

**తొలి టీ20 - డిసెంబర్ 9 (కటక్)**
రెండో టీ20 - డిసెంబర్ 11 (ముల్లాన్‌పూర్)
మూడో టీ20 - డిసెంబర్ 14 (ధర్మశాల)
నాలుగో టీ20 - డిసెంబర్ 17 (లక్నో)
ఐదో టీ20 - డిసెంబర్ 19 (అహ్మదాబాద్)

## అరుదైన మైలురాయికి అడుగు దూరంలో రోహిత్



టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అరుదైన మైలురాయికి అడుగు దూరంలో ఉన్నారు. అతడు మరో 27 పరుగులు చేస్తే... అంతర్జాతీయ క్రికెట్లో 20,000 పరుగులు పూర్తి చేసుకున్న నాలుగో భారతీయ బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి, రాహుల్ ద్రవిడ్ ఈ క్లబ్‌లో ఉన్నారు.సచిన్ 34,357 పరుగులతో మొదటిస్థానంలో, 27,808 పరుగులతో విరాట్ కోహ్లి రెండో స్థానంలో, రాహుల్ ద్రావిడ్ 24,064 పరుగులతో మూడో స్థానంలో ఉన్నారు. రోహిత్ శర్మ 19,973 పరుగులతో ఉన్నాడు. రాయపూర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలోనే రోహిత్ ఈ ఘనత సాధిస్తాడని అభిమానులు ఎదురుచూడగా, అతడు 14 పరుగులకు అవుటై నిరాశ పరిచాడు. విశాఖపట్నంలో ఈ నెల 6వ తేదీన జరిగే మూడో వన్డేలోనైనా రోహిత్ ఈ ఫీట్ అందుకుంటాడని ఆశిస్తున్నారు.

రోహిత్ శర్మ ఇప్పటివరకు అంతర్జాతీయ క్రికెట్లో 110 హాఫ్ సెంచరీలు, 50 సెంచరీలు చేశాడు. టెస్టుల్లో 4,301, టీ20ల్లో 4,231 రన్స్, వన్డేల్లో 11,441 పరుగులు చేశాడు. రోహిత్ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం కేవలం వన్డే క్రికెట్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

రాంచీలో సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో అతడు 51 బంతుల్లో 57 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లితో కలిసి రెండో వికెట్‌కు భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అలాగే అతడు ఈ మ్యాచ్లోనే వన్డేల్లో అత్యధిక సిక్సులు కొట్టిన(352) బ్యాటర్‌గా అవతరించాడు. పాకిస్థాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిదీని (351) వెనక్కు నెట్టి రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు.



# సినిమా అంటే ఉద్యోగం కాదు..

## - వర్కింగ్ అవర్స్‌పై రానా వ్యాఖ్య



సృజనాత్మకతతో ముడిపడిన సినిమా రంగాన్ని.. ఇతర విధులతో పోల్చలేమని ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి అన్నారు. నటీనటులు రోజుకు ఇన్ని గంటలే పనిచేస్తామనటం సరికాదన్నారు. ఇండస్ట్రీలో ఎప్పుడూ చర్చనీయాంశమైన అంశాల్లో వర్కింగ్ అవర్స్ ఒకటి.ఇటీవల దీపికా పదుకొణె వివాదం తర్వాత ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు దీనిపై స్పందించి వారి అభిప్రాయాన్ని తెలిపారు. తాజాగా నటులు రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ కూడా వర్కింగ్ అవర్స్ గురించి మాట్లాడారు. 8 గంటలు మాత్రమే వర్క్ చేయాలని కొందరి అభిప్రాయాలపై రానా స్పందిస్తూ అన్ని రంగాల కంటే సినీ రంగం భిన్నమైన దని అన్నారు. “నటన అంటే ఉద్యోగం కాదు. ఇది లైఫ్ స్టైల్. దీన్ని దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలి. ఈ జీవనశైలిని పాటించాలా, వద్దా అనేది పూర్తిగా మీ నిర్ణయమే. ఎనిమిది గంటలు కదలకుండా కూర్చొని పనిచేస్తే అద్భుతమైన అవుట్‌పుట్ రావడానికి యాక్టింగ్ అనేది ఒక ప్రాజెక్ట్ కాదు. ఇక్కడ ప్రతి విభాగంలోనూ నటీనటులు భాగమైతేనే గొప్పసన్నివేశాలు వస్తాయి. ఇన్ని గంటలే చేయాలి అని నిర్వచించడం కష్టం” అని రానా అన్నారు.

దుల్కర్ మాట్లాడుతూ.. మలయాళ చిత్ర పరిశ్రమలో వర్క్ నేచర్ గురించి ప్రస్తావించారు. “మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు. కానీ, తెలుగులో నేను ‘మహానటి’ చేస్తున్న సమయంలో ఒక్కోసారి సాయంత్రం ఆరు గంటలకే ఇంటికి వెళ్లేవాడిని. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. షూటింగ్ ఎన్ని గంటలకు పూర్తయ్యేది చెప్పటం కష్టం. అయితే అక్కడ రెండు ఆదివారాలు సెలవు ఇస్తారు. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా అన్నారు.

# జై అఖండ.. అఖండ-3 టైటిల్ ఇదేనా?

నందమూరి నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనుది సూపర్ హిట్ కాంబినేషన్... ఈ రెండు పేర్లు కలిస్తే బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ ఖాయం. ‘సింహా, లెజెండ్,అఖండ’ వంటి మూడు బ్లాక్‌బస్టర్ హిట్ల తర్వాత వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ ‘అఖండ 2’ పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ప్రస్తుతం ఎక్కడ చూసినా ‘అఖండ 2’ పేరే వినిపిస్తోంది. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 5న థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ‘అఖండ -2’ విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, సినిమాకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి.

ఇప్పుడు ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా విడుదల దగ్గర పడుతున్న ఈ సమయంలో, ఎవరూ ఊహించని విధంగా మరో మెగా ట్విస్ట్‌ను రివీల్ చేసి సినీ వర్గాలను మేకర్స్ షాక్‌కు గురి చేశారు. ఈ క్రమంలో, సినిమాకు సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ తమన్ తన సోషల్ మీడియాలో ఒక ఫొటోను పంచుకున్నారు. ఈ సినిమా పనులు అన్నీ పూర్తయ్యాయని.. ఈ శివ తాండవాన్ని (అఖండ 2. తాండవం) థియేటర్లలో చూడడానికి అందరూ సిద్ధంగా ఉండండి అని తమన్ ఒక ఫొటో పంచుకున్నారు. ఆ ఫొటోలో స్క్రీన్‌పై ‘జై అఖండ’ అని రాసి ఉంది. బాలయ్య, బోయపాటి కాంబో అంటేనే సంచలనాలకు కేరాఫ్ అడ్రస్. అందుకే, ఈ పిక్ ఇంటర్నెట్‌లో క్షణాల్లో వైరల్ అయింది. ‘జై అఖండ’ అనేది ‘అఖండ’ సిరీస్‌లో రాబోయే మూడవ భాగం ‘అఖండ 3’ టైటిల్ అని ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తోంది.




వాస్తవానికి గత కొద్ది వారాలుగా ‘అఖండ 3’ ఉంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. గతంలో ఒక ఇంటర్వ్యూలో తమన్ మాట్లాడుతూ ‘అఖండ’ 5 పార్టు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పిన విషయం తెలిసిందే. ఆ ఇంటర్వ్యూలో ‘అఖండ’ గురించి తమన్ మాట్లాడుతూ.. “బాలకృష్ణపై ఉన్న ప్రేమను ఆయన సినిమాలకు సంగీతం అందించి తెలిపే అవకాశం వచ్చింది. ఆయన ఎప్పుడు కలిసినా ‘ఈ సినిమాలో కొత్తగా ఏం చేస్తున్నావు’ అని అడుగుతారు. అందరూ ఒక పార్టోనే కథంతా చూపించేశారు కదా.. ఇక రెండో భాగంలో ఏముంటుంది అని అంటుంటారు. కానీ, అఖండని ఐదు భాగాలుగా అయినా తీయొచ్చు. దానికి కూడా బాలయ్య సిద్ధంగానే ఉంటారు. శివుడి గురించి ఎంతైనా చెప్పొచ్చు” అన్నారు. ఈ నేపథ్యంలోనే తమన్ షేర్ చేసిన ఫొటోలో ‘జై అఖండ’ అని కనిపిస్తుండటంతో దీని మూడో పార్ట్ టైటిల్ బయటకు వచ్చేసిందని అభిమానులు భావిస్తున్నారు. దీంతో పార్ట్ 2 చివర్లో మూడో భాగాన్ని అధికారికంగా ప్రకటిస్తారని దాని టైటిల్ ‘జై అఖండ’ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# ఆ వార్తలు నిజం కాదు: దిల్ రాజు

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్‌రాజు బాలీవుడ్‌పై ఫోకస్ చేయనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో ఆయన వరుసగా ఆరు ప్రాజెక్టులు చేయనున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆ వార్తలపై దిల్ రాజు టీమ్ అధికారికంగా స్పందించింది. వాటిని ఖండిస్తూ నోట్ విడుదల చేసింది. కొన్ని రోజులుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ అప్ కమింగ్ ప్రాజెక్ట్ గురించి వస్తోన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవి. మేము ప్రస్తుతం చేస్తున్న సినిమాలకు బాలీవుడ్‌తో సంబంధం ఉన్నట్లు వార్తలు సృష్టిస్తున్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక్క ప్రాజెక్ట్ మాత్రమే చేస్తున్నాం. అక్షయ్‌కుమార్ హీరోగా అనీస్ బాజ్మీ దర్శకత్వంలో అది రానుంది. ప్రస్తుతం దాని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేస్తాం.. అప్పటివరకూ ఈ రూమర్స్ ను నమ్మొద్దు. అవాస్తవాలను ప్రచారం చేయొద్దు” అని నిర్మాణ సంస్థ విజ్ఞప్తి చేసింది.. కాగా ఈ ఏడాది సంక్రాంతికి విడుదలై తెలుగులో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ‘సంక్రాంతికి వస్తున్నాం’ను దిల్ రాజ్ హిందీలో రీమేక్ చేయనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. అందులో హీరో అక్షయ్‌కుమార్ అని కూడా ప్రచారం జరుగుతోంది.

# అత్తవారింట సమంతకు గ్రాండ్ వెల్‌కమ్

అగ్ర కథానాయిక సమంత వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలి సిందే. దర్శకుడు రాజ్ నిడిమోరుని ఆమె డిసెంబర్ 1న వివాహమాడారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఈ జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్తవారింట్లో గ్రాండ్ వెల్‌కమ్‌లభించింది. ఈమేరకు రాజ్‌సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు.



సోషల్ మీడియాలో శీతల్ భావోద్వే గంతో కూడిన నోట్ పోస్ట్ చేశారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివ లింగాన్ని ఆలింగనం చేసు కుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈ రోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొం గుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణ మైంది. సమంత– రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండ డం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచు కున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము.. అని శీతల్ రాసు కొచ్చారు. వీరి వివాహం జరిపించిన ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ పోస్టుపై సమంత స్పం దిస్తూ.. ‘లవ్ యూ’ అని రిప్లై పెట్టారు. డిసెంబర్ 1న కోయంబత్తూరు లోని ఈశా యోగా సెంటర్లో ఉన్న లింగభైరవి దేవాలయంలో సమంత– రాజ్ నిడిమో రుల పెళ్లి జరిగింది. ఈ పెళ్లిలో సమంత ఎర్రచీర, రాజ్ క్రీమ్ గోల్డ్ కలర్ కుర్తా ధరించారు. వీరి పెళ్లి ఫొటోలు కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 17 ఏళ్ల తరువాత అత్యంత నిడివితో ‘దురంధర్’

పాతకాలం సంగతి పక్కన బెడితే.. 80వ దశకం తరువాత ఎక్కువ నిడివి ఉన్న చిత్రాలు చాలా అరుదుగా వచ్చేవి. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దర్శకుల విజన్‌కు సరికొత్త సాంకేతికత తోడవడంతో సినిమాల నిడివి పెరగడంతో పాటు రెండు, మూడు భాగాలుగానూ వస్తున్నాయి. ఇలా ఇప్పుడు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన మరో చిత్రం ‘దురంధర్. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ డిసెంబరు 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా సెన్సార్ పూర్తవగా ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్ వచ్చింది.. అంతేకాదు, మితిమీరిన హింసాత్మక సన్నివేశాలు ఉండటంతో 18 ఏళ్లు దాటిన వారు మాత్రమే చూడాలని సీబీఎఫ్‌సీ పేర్కొంది. ఇక ఈ మూవీ నిడివి అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. దీని రన్‌టైం 3.34 గంటలుగా నిర్ణయించారు. దీంతో భారతీయ సినీ చరిత్రలో అత్యధిక నిడివి గల చిత్రాల జాబితాలో ఇప్పుడు ‘ధురంధర్’ కూడా చేరింది. ఇక బాలీవుడ్‌లో 17 ఏళ్ల తర్వాత ఈ స్థాయి నిడివితో వస్తున్న మూవీ ఇదే కావడం గమనార్హం. 2008లో హృతిక్ రోషన్ నటించిన ‘జోధా అక్బర్’ (3.50గంటలు) తర్వాత మరే హిందీ చిత్రం ఇంత నిడివితో రాలేదు. ఇటీవల ‘పుష్ప 2’ 3.21 గంటల నిడివితో విడుదలైన సంగతి తెలిసిందే.

మరోవైపు ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితం ఆధారంగా తెరకెక్కిందంటూ వస్తోన్న వార్తలపై దర్శకుడు ఆదిత్య ధర్ తాజాగా స్పష్టతనిచ్చారు. “ఇది ఎవరి బయోపిక్ కాదు. భవిష్యత్తులో మోహిత్ శర్మపై బయోపిక్ తీస్తే వారి కుటుంబసభ్యుల అనుమతి తీసుకొని అధికారికంగా ప్రకటిస్తాను. దేశం కోసం ఆయన చేసిన త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేం. ఆ బయోపిక్‌ను గౌరవంగా రూపొందిస్తా. ‘ధురంధర్’లో ఆయన గురించి చూపించలేదని స్పష్టంచేశారు. అయితే, మోహిత్ శర్మ తల్లిదండ్రులు ఇదే విషయంలో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఎఫ్‌సీ ఈ సినిమాను పునః పరిశీలించి, మోహిత్ శర్మ జీవిత కథతో ఈ సినిమాకు సంబంధం లేదని తెలిపింది.

